RNI:TS-28-0030298

తెలంగాణ

డైలీ న్యూస్ ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 243 శుక్రవారం, సెప్టెంబర్ 18, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

చరిత్రను ఎవరూ

దాచిపెట్టలేరు



సికింద్రాబాద్ :పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన 'తెలంగాణ విమోచన దినోత్సవం' వేదుకల్లో భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై విరుచుకుపడ్డారు. తెలంగాణలో రజాకార్లు జరిపిన నరమేధం, ఘోరాలను గత పాలకులు చరిత్ర పుటల నుంచి తొక్కిపెట్టారని మండిపడ్డారు. చరిత్రను ఎంత దాచాలని చూసినా సత్యం దాగిపోదని స్పష్టం చేశారు. ఎంఐఎంకు భయపడే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడానికి వెనుకాడాయని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి సైతం ఎంఐఎంకు అనుకూలంగా ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా నిజాం పాలకులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొగడటాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. "నిజాం నిజంగానే మంచివాడైతే తెలంగాణ విమోచన కోసం సాయుధ పోరాటాలు ఎందుకు చేయాల్సి వచ్చింది? 'ఆపరేషన్ పోలో' ఎందుకు చేపట్టాల్సి వచ్చింది?" అని నిలదీశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ఈ తరహా ఓటు బ్యాంక్ రాజకీయాలకు రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

వైభవంగా తెలంగాణ

ప్రజా పాలన దినోత్సవం.

- పబ్లిక్ గార్డెన్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి
- అమరవీరులకు నివాళులర్పించిన రేవంత్ రెడ్డి
- సామాజిక న్యాయమే పునాదిగా పాలన అందిస్తున్నామన్న సీఎం
- రాష్ట్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు



హైదరాబాద్ :తెలంగాణ వ్యాప్తంగా 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ' వేదుకలు సెప్టెంబర్ 17న అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. హైదరాబాద్ నాంపల్లిలోని చారిత్రాత్మక పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.పబ్లిక్ గార్డెన్స్‌కు చేరుకునే ముందు గన్ పార్క్ వద్ద ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపాన్ని ముఖ్యమంత్రి సందర్శించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాలను స్మరిస్తూ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పబ్లిక్ గార్డెన్స్‌లో పోలీసు బలగాల నుంచి రేవంత్ రెడ్డి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్ర ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.వేదుకల్లో భాగంగా సీఎం ప్రసంగిస్తూ... ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, స్వేచ్ఛ, సామాజిక న్యాయమే పునాదిగా కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకమైన 'ప్రజా పాలన'ను అందిస్తోందని స్పష్టం చేశారు. పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని, రాష్ట్రాభివృద్ధి, రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీఎం పిలుపునిచ్చారురాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజా పాలన దినోత్సవ వేదుకలను ఘనంగా నిర్వహించారు.

ఉద్యమకారులు అప్పులపాలైతే.. కేసీఆర్ కుటుంబం

వేల కోట్లు గడించింది

హైదరాబాద్, సెప్టెంబర్ 17:




ఒకప్పుడు ఒక్క ఎకరం మాత్రమే ఉన్న కేటీఆర్‌కు నేడు వందల ఎకరాల భూ సామ్రా జ్యం ఎక్కడినుంచి వచ్చిందని రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎక్స్ వేదికగా ఆరోపించారు. అధికారాన్ని చూసుకుని.. ధరణి ఆయుధంగా.. ప్రభుత్వ, దళితుల భూములే లక్ష్యంగా.. కల్వకుంట్ల కుటుంబం భూ దోపిడీకి తెరలేపిందని ఆయన ధ్వజమెత్తారు. 'తండ్రి భూ దందాలను చూశాం.. ఇప్పుడు 'డ్రా'మారావు భూదోపిడీలను చూద్దాం..' అంటూ కేటీఆర్‌పై మంత్రి తీవ్ర ఆరోపణలు చేశారు. ' ఏళ్ల తరబడి కేటీఆర్ తన అమెరికా సక్సెస్ గురించి గొప్పలు చెప్పుకుంటున్నారు.. చిన్నప్పటి నుంచే తనకు వందల ఎకరాల భూములు ఉన్నాయని చెప్పుకున్నారు. కానీ కేటీఆర్ స్వయంగా దాఖలు చేసిన 2009 ఎన్నికల అఫిడవిట్ మాత్రం ఒక్క ఎకరం భూమి ఉన్నట్లు చెబుతోంది. మరి 1 ఎకరం భూమి, వందల ఎకరాలుగా, వేల కోట్ల విలువైన భూములుగా ఎలా మారింది? ' అని మంత్రి నిలదీశారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారులు, అమరుల కుటుం బాలు అప్పులపాలైతే.. కేసీఆర్ కుటుం బం మాత్రం వేల కోట్ల విలువైన ఆస్తులను కూడబెట్టుకుందని మంత్రి ఆరోపించారు. అమరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాల పునాదుల మీద కల్వకుంట్ల కుటుంబం భారీ ఆస్తులను కూడబెట్టుకుందని దుయ్యబట్టారు. కుటుంబ పాలనలో అక్రమంగా ఆస్తులను కూడబెట్టుకున్న కేటీఆర్ ఇప్పుడు తెలంగాణకు చెబుతుంటే.. దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉందని మంత్రి పొంగులేటి ఎద్దేవా చేశారు.

మోదీకి రాహుల్, ఖర్గే శుభాకాంక్షలు.. ఆయురారోగ్యాలతో ఉండాలని

ఆకాంక్ష

న్యూ ఢిల్లీ :ప్రధాని నరేంద్ర మోదీ 76వ పుట్టినరోజు సందర్భంగా ప్రతిపక్ష పార్టీల నేతలు శుభా కాంక్షలు తెలిపారు. మోదీ ఆరో గ్యంగా, సుదీ ర్ఘకాలం జీవిం చాలని ఆకాం క్షించారు. ప్రతి పక్ష నేత రాహుల్‌గాంధీ సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలి పారు. "ప్రధాని నరేంద్ర మోదీజీకి పుట్టినరోజు శు భాకాంక్షలు. ఆయన మంచి ఆరోగ్యంతో దీర్ఘాయుష్షుతో ఉండాలని కోరుకుంటున్నా"



అని పేర్కొన్నారు.కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా మోదీకి శుభాకాంక్షలు చెబు తూ.. మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సైతం శుభాకాంక్షలు తెలిపారు. బీఎస్పీ అధినేత్రి మాయావతి, ఎన్సీపీ (ఎస్పీ) చీఫ్ శరద్ పవార్, శివసేన (యూబీటీ) నేత ప్రియాంక చతుర్వేది కూడా మోదీకి జన్మదిన శు భాకాంక్షలు చెప్పారు.తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్, డీఎంకే అధినేత ఎం.కె.స్టాలిన్ కూడా మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ఆరోగ్యం, సంతోషంతో సుదీర్ఘ జీవితం గడపాలని ఆకాంక్షించారుమోదీ 76వ పుట్టినరోజు సందర్భంగా బీజేపీ గురువారం 'సేవా సంకల్ప్ అభియాన్' పేరుతో నెల రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా రు. అక్టోబర్ 7తో మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తవుతాయని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఈ నెల 9న ప్రకటించారు. 2014 నుంచి కేంద్రంలో మోదీ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం కొనసాగుతోంది. వరుసగా మూడు లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ విజయాల్లో మోదీ కీలకంగా వ్యవహరించారు.

రేవంత్ ఆస్తులు.. కేసీఆర్ ఆస్తులపై

విచారణ జరపాల్సిందే



హైదరాబాద్, సెప్టెంబర్ 17:

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. (గురువారం) మీడియాతో మాట్లాడుతూ.. సీఎం పదవికి రేవంత్ కళంకం తెస్తున్నారని.. అన్ని రంగాల్లో రేవంత్ ప్రభుత్వం అట్టర్‌ఫ్లాప్ అంటూ వ్యాఖ్యానించారు. ఇది సర్వభ్రష్ట ప్రభుత్వమంటూ దుయ్యబట్టారు. శిఖర సమాన మైన కేసీఆర్‌పై రేవంత్ నోరుపా రేసుక ంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్నటి వరకు కేసీఆర్‌కు వెయ్యి ఎకరాలు ఉన్నాయ న్నారని.. ఇప్పుడేమో కేసీఆర్‌కు 67 ఎకరాలు ఉన్నాయంటున్నారన్నారు. కేసీఆర్‌కు సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పెద్ద పదవిలోకి మారినా.. రేవంత్ బుద్ధి మారడం లేదంటూ విమర్శలు గుప్పించారు. 'కేసీఆర్ పుట్టినప్పుడు ఇల్లు రెండెకరాల్లో ఉండేది..మా తాతకు వందల ఎకరాల భూమి ఉండేది. ఇప్పుడు 67 ఎకరాల భూమి ఉండటం తప్పా?.. నేను యూఎస్‌లో ఉద్యోగం చేసి సంపాదించుకున్నా. రేవంత్ డిగ్రీ ఏడేళ్లు చదివినట్టు సర్టిఫికెట్స్ చెప్తున్నాయి.. గోదల మీద రాతలు రాసే నీకు జూబ్లీహిల్స్‌లో ఇల్లు ఎక్కడిది? నిన్నటి వరకు నువ్వు తిరిగిన కారు కేఎల్ శ్రీధర్‌రెడ్డిది కాదా?. నీ తమ్ముడు ఇప్పుడు తిరుగుతున్న కారు కేఎల్ఎస్ఆర్ ఇన్‌ఫ్రా సంస్థ ది కాదా? మీ తమ్ముళ్లు ఏరో స్పేస్ కంపెనీలు ఎలా పెట్టారు? మా కులం వాళ్లందరి ఆస్తులు కేసీఆర్ ఖాతాలో వేస్తే ఎలా? కేసీఆర్ ఆస్తులు.. రేవంత్‌రెడ్డి ఆస్తులపై... హైకోర్టు లేదా సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి. సీఎం రేవంత్ మా సవాల్‌ను స్వీకరించాలి.. మేం ఎలాంటి శిక్షకైనా సిద్ధం' అంటూ సవాల్ విసిరారు.

మహనీయుల పోరాటాలు

కొత్త తరానికి స్ఫూర్తినిస్తాయి

హైదరాబాద్ :మహనీయుల పోరాటాలు కొత్త తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్? అన్నారు. 1947 ఆగస్టు 15 నుంచి జాతి నిర్మాణం కోసం పోరాటం మొదలైందని తెలిపారు. హైదరాబాద్ విముక్తి కోసం 1948లో ఆపరేషన్ పోలో చేపట్టారని, పోరాడిన యోధులకు నివాళులర్పిస్తున్నట్లు చెప్పారు. భారత్‌లో హైదరాబాద్ అంతర్భాగం కావడానికి మహనీయులు బలిదానాలు చేశారని స్మరించుకున్నారు. హైదరాబాద్ విముక్తిలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ కృషి ఎంతో ఉందని, అది బలమైన భారత్ నిర్మాణానికి దోహదం చేసిందన్నారు.సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ హాజరయ్యారు. పోలీస్ అమరవీరుల స్మృతి స్థూపం వద్ద నివాళులర్పించి, జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి మీద పాట రూపంలో అద్భుతమైన కార్యక్రమం నిర్వహించారు. ఇది అందరినీ ఆకట్టుకుంది.ఈ సందర్భంగా మాట్లాడిన కేంద్రమంత్రి కిషన్?రెడ్డి నిజాం అద్భుత పాలన చేశాడన్న సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల



పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న వేళ అసెంబ్లీలో సీఎం వ్యాఖ్యలు శోచనీయమని నిప్పులు చెరిగారు. నిజాం అంత మంచి పాలకుడైతే నాటి రావి నారాయణరెడ్డి, రాంజీగోండ్ చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, సుద్దాల హనుమంతు, నారాయణరావు పవార్, సురవరం ప్రతాపరెడ్డి వంటి గొప్ప గొప్ప యోధులు ఎందుకు పోరాటాలు చేశారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు.

ఫ్యూచర్ సిటీలో ఎస్‌బీఐ డేటా సెంటర్ ఏర్పాటు.. 10 ఎకరాలు కేటాయించిన సర్కార్

హైదరాబాద్, సెప్టెంబర్ 17:

తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న నగరం ఫ్యూచర్ సిటీ. ఈ సిటీలో దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా చేరింది. ఫ్యూచర్ సిటీలో తన సొంత మెగా డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ఎస్‌బీఐ సిద్ధమైంది. అందుకోసం రంగారెడ్డి జిల్లాలోని మీర్‌ఖాన్‌పేట పరిధిలో 10 ఎకరాల స్థలాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ కేటాయించింది.తొలుత ఈ డేటా సెంటర్‌కు 8 ఎకరాల వరకు ఇవ్వాలని రేవంత్ ప్రభుత్వం భావించింది. కానీ ఎస్‌బీఐ అభ్యర్థన మేరకు 10 ఎకరాల భూమిని కేటాయించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంగీకరించింది. మీర్‌ఖాన్‌పేట ప్రస్తుతం అంతర్జాతీయ టెక్నాలజీ దిగ్గజాలకు హబ్‌గా మారుతోంది. అయితే అమెజాన్ సంస్థ కూడా ఇదే ప్రాంతంలో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న తెలిసిందే. ఈ ఏడాది జులైలో ఈ సంస్థ ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేసిన విషయం విదితమే.

కేసీఆర్ కుటుంబ ఆస్తులపై

విచారణ జరగాల్సిందే

ఢిల్లీ, సెప్టెంబర్ 17:

ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో నిర్వహించిన 'ఆఫ్ ది రికార్డ్' సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుట ుంబ ఆస్తుల పెరిగిపోవడంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ కుటుంబ భూముల గురించిన వివరాలను చాలా లోతుగా సభ దృష్టికి తీసుకువచ్చారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. 2004, 2009 ఎన్నికల అఫిడవిట్లలో కేసీఆర్‌కు భూములు లేవని పేర్కొన్నారని, కానీ 2014 నాటికి 35 ఎకరాలు, 2018లో మరింత పెరిగి, 2023 నాటికి 53 ఎకరాలు ఉన్నట్లు చూపించారని వివరించారు.2023 నాటికి కేటీఆర్ కుటుంబ పేరిట 123 ఎకరాలు వచ్చాయని, 2026 నాటికి కేటీఆర్ 67 ఎకరాలు కొనుగోలు చేశారని తెలిపారు. సమర్పించిన అఫిడవిట్లకు, అసలు ఆస్తులకు ఎక్కడా పొంతన లేదని, తెలంగాణలో గజం భూమి లేని పేదలు



ఎందరో ఉండగా కేసీఆర్ కుటుంబానికి ఇన్ని భూములు ఎక్కడి నుంచి వచ్చాయో సమాధా నం చెప్పాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ కుటుంబం వద్ద ఉన్న భూములపై కచ్చితంగా సమగ్ర విచారణ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. తాము వారిని బదనామ్ చేయడానికి ఈ విషయాలు మాట్లాడటం లేదని, సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడిన తర్వాత రాష్ట్రంలోని దళితులు, బీసీ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోందని అన్నారు.

కుల్కచర్లలో రెచ్చిపోతున్న
మట్టి మాఫియా

- కనుమరుగవుతున్న ప్రభుత్వ గుట్టలు
- పాలకుల అండదండలతోనే కొనసాగుతుందని ఆరోపణలు
- అక్రమ రవాణాపై అధికారుల మౌనం వెనుక మతలబు ఏంటి?
- గుట్టలను మింగేస్తూ కథలు దండుకుంటున్న మాఫియా..
- జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్



కుల్కచర్ల, సెప్టెంబర్ 18 (తెలంగాణ డైలీ న్యూస్) : పగలు, రాత్రి తేడా లేకుండా ఎలాంటి అనుమతులు లేకుండా నిరంతరం ట్రాక్టర్ల ద్వారా మట్టి అక్రమ రవాణా కనుమరుగ వుతున్న ప్రభుత్వ గుట్టలు పర్యావరణానికి ముప్పు తెస్తూ గుట్టలను తవ్వుతున్న అక్ర మార్కులు. అధికారుల మౌనం వెనుక మత లబు ఏమిటి రెవెన్యూ, పోలీస్ శాఖల ఉదాసీనతపై ప్రజల్లో వ్యక్తమవుతున్న తీవ్ర అనుమానాలు. వికారాబాద్ జిల్లా మండల కేంద్రంతోపాటు చుట్టుపక్కల గ్రామాలలో మట్టి మాఫియా చెలరేగిపోతున్న తీరు చూస్తు ంటే, అక్కడ చట్టాలు సస్పెండ్ అయ్యాయా లేక అధికారులే మాఫియాతో కుమ్మక్కయ్యారా అనే అనుమానాలు తీవ్రంగా కలుగుతు న్నాయి. ఎలాంటి అనుమతులు లేకపోయినా, ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి నిత్యం పగలు, రాత్రి అనే తేడా లేకుండా ఇష్టాను సారంగా ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలి స్తున్నా సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించు కోకపోవడంపై ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కుల్కచర్ల మండల పరిధి లో ఎంతో కాలంగా పర్యావరణానికి రక్షణగా ఉన్న ప్రభుత్వ గుట్టలను అక్రమా ర్కులు యథే చ్ఛగా తవ్వుకుంటూ పోతున్నారు. జేసీబీలతో గుట్టలను తొలిచేస్తూ, ప్రకృతి సంప దను కొల్లగొడుతూ, నిస్సిగ్గుగా వ్యాపారం సాగి స్తున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నా రు.ప్రైవేట్ ఇళ్ల నిర్మాణాలు, కొత్త లేఅవుట్లు, వెంచర్లు, పల్లపు భూములను చదును చేసే పనులకు ఈ మట్టిని తరలిస్తూ అక్రమార్కులు లక్షలాది రూపాయలు దండుకుంటున్నారు. ప్రతిరోజు పగలు, రాత్రి వందలాది ట్రిప్పుల మట్టిని ట్రాక్టర్ల ద్వారా రోడ్లపై రవాణా చేస్తుంటే, ఆ రోడ్లు సైతం ధ్వంసమవు తున్నా యి. గుట్టలు రోజురోజుకూ కనుమరు గైపో తుండటంతో భవిష్యత్తులో తీవ్రమైన భూగర్భ జలాల కొరత ఏర్పడుతుందని పర్యావరణ ప్రేమికులు ఆందోళన చెందుతున్నారు.

రెవెన్యూ అధికారుల పాత్రపై తీవ్ర అనుమానాలు..

మండల కేంద్రంలోనే ఇంత బహిరంగంగా, పగటిపూటే జేసీబీలతో మట్టిని తవ్వి ట్రాక్టర్ల తో తరలిస్తుంటే రెవెన్యూ అధికారులకు అసలు ఈ విషయం తెలియదా అనే ప్రశ్న ఇప్పుడు గ్రామాల్లో ప్రధాన చర్చనీయాంశ మైంది.అధికారులకు తెలియకుండా ఇదంతా జరుగుతుందా?" లేక "వారికి ముడుపులు అందు తున్నందుకే కళ్లు మూసుకున్నారా" అని స్థానిక ప్రజలు నిలదీస్తున్నారు. ?రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపి స్తున్నప్పటికీ, వారు ఎలాంటి తనిఖీలు చేపట కపోవడం వారి నిర్లక్ష్యానికి, అసమర్థత కు నిదర్శనంగా మారుతోంది. ఒక ప్రభుత్వ ఉద్యోగిగా, బాధ్యతాయుతమైన అధికారిగా భూములను, ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన రెవెన్యూ శాఖే మట్టి మాఫియాకు పరోక్షంగా సహకరిస్తోందనే ఆరోపణలు తీవ్రస్థాయిలో వినిపిస్తున్నాయి.

పోలీస్ యంత్రాంగం నిర్లక్ష్యం..

అటు రెవెన్యూ అధికారులతో పాటు ఇటు పోలీస్ శాఖ కూడా ఈ అక్రమ రవాణా విషయంలో పూర్తిగా విఫలమైందనే విమర్శలు న్నాయి.నిత్యం ట్రాక్టర్లు మట్టిని మోసుకుంటూ ప్రధాన రహదారులపై రాకపోకలు సాగిస్తు న్నా, పోలీసులు కనీసం ఆ ట్రిప్పులను ఆపే ప్రయత్నం చేయడం లేదురాత్రి సమయాల్లో పోలీసుల గస్తీ ఉంటే ఈ మట్టి తరలింపు ఎలా సాధ్యమవుతుంది రాత్రి వేళల్లో జరిగే దందాలకు పోలీసుల అండదండలు ఉన్నా యా అనే సందేహాలు బలపడుతున్నా యి. ఎలాంటి వే బిల్లులు, పర్మిట్లు లేని ట్రాక్టర్లపై కేసులు నమోదు చేయాల్సిన పోలీ సులు మౌనం వహించడం వెనుక అసలు రహస్యం ఏమిటని ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు.

ప్రజల ఆగ్రహం - ఉన్నతాధికారులకు డిమాండ్

ప్రజాధనాన్ని, ప్రభుత్వ ఆస్తులను కొల్లగొడు తున్న ఈ మట్టి మాఫియా భరతం పట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వికారాబాద్ జిల్లా ఎస్పీ తక్షణమే స్పందించి కుల్కచర్ల మండలంలో జరుగుతు న్న అక్రమ మట్టి రవాణాపై సమగ్ర విచారణ జరిపించాలి. బాధ్యత వదిలేసి మాఫియాకు సహకరిస్తున్న రెవెన్యూ అధికారులపై, ఉదాసీ నంగా వ్యవహరిస్తున్న పోలీస్ అధికారులపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి. అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లను, జేసీ బీలను సీజ్ చేసి, గుట్టలను నాశనం చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కుల్కచర్ల మండల ప్రజలు తీవ్రంగా డిమాండ్ చేస్తున్నారు.

పరిగిలో ఘనంగా ప్రధానమంత్రి
జన్మదిన వేడుకలు



పరిగి, సెప్టెంబర్ 18 (తెలంగాణ డైలీ న్యూస్) : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని, పరిగి పట్టణం లో భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పరిగి పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు జి. అనుష ఆధ్వర్యంలో పట్టణంలోని బాలస దంలో బాలబాలికలకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేయడం జరిగిందని బీజేపీ నాయకు లు తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. "దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను కేవలం ఉత్సవాలకే పరిమితం చేయకుండా, సమాజంలోని పిల్లలకు మరియు విద్యార్థులకు ఉపయోగపడేలా సేవా కార్యక్రమంగా నిర్వహి ంచడమే మా పార్టీ ప్రధాన ఉద్దేశం" అని తెలి పారు. బాలసదంలోని బాలబాలికల కు స్కూల్ బ్యాగులు అందజేసి, వారికి స్వీట్లు తినిపించి వారి ఆనందంలో భాగస్వామ్యం కావడం ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొ న్నారు.

ఒక విద్యార్థికి అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా వారి చదువ్రకు చిన్న సహాయం చేసినా, అది వారి ఉజ్వల భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుం దని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్ర మంలో జిల్లా నాయకులు రాము యాదవ్, టీవీ నరసింహులు, నరసింహ రూప్ ఖాన్ పేట్, పరిగి పట్టణ అధ్యక్షులు గుండేపల్లి బాలకృష్ణారెడ్డి, పరిగి మండల అధ్యక్షురాలు నీరటి అనసూయ, పరిగి టౌన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు కోళ్ల నరసింహ, బూతు అధ్యక్షులు అజయ్ గుప్తా, మహిళా మోర్చా నాయకులు లక్ష్మి,పార్టీకార్యకర్తలుతదితరులు పాల్గొ న్నారు.

వినాయక మండపాలను
భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన - ఎస్పీ



మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 18 (తెలంగాణ డైలీ న్యూస్) :

వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు సూపరింటెం డెంట్ డి. జానకి బుధవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని మొదటి పట్టణ, రెండవ పట్టణ పోలీసు స్టేషన్ల పరిధిలో ఏర్పాటు చేసిన వివిధ వినాయక మండపాలను సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయా వినాయక మండ పాల వద్ద ప్రత్యేక పూజా కార్యక్ర మాల్లో పాల్గొని, స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం మండపాల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను పరిశీలి ంచి, మండపాల నిర్వాహకులతో మాట్లాడి ఉత్సవాల నిర్వహణ, భక్తుల రాకపోకలు, భద్రతా చర్యల గురించి వివరాలు తెలుసుకు న్నారు. వినాయక నవరాత్రుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలకు తావులేకుండా శాంతియుత వాతావ రణంలో ఉత్సవాలు నిర్వహించేలా మండపాల వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూప రింటెండెంట్ పోలీసు అధికారులకు సూచిం చారు. మండపాల వద్ద నిరంతరం అప్రమ త్తంగా ఉండాలని, రాత్రి వేళల్లో ప్రత్యే క నిఘా ఏర్పాటు చేయాలని, భక్తుల రాకపో కలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, రాకపోకల నియంత్రణకు అంతరాయం లేకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశిం చారు.మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటి స్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుం డా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆమె సూచించారు. ముఖ్యంగా విద్యుత్ తీగలు, అగ్ని ప్రమాదాల నివారణ, నిఘా నేత్రాల ఏర్పాటు, మహిళలు మరియు చిన్నారుల భద్రత తదితర అంశాల్లో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

వినాయక ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా, సురక్షిత వాతా వరణంలో జరిగేలా పోలీసు శాఖ అన్ని విధాలుగా సహకరిస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్య క్రమంలో మొదటి పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, రెండవ పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్, ప్రత్యేక శాఖ ఉప ఇన్‌స్పెక్టర్ సీనయ్యతో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డంతా గోతులు.. తరచూ ప్రమాదాలు..
పట్టించుకోని ఎమ్మెల్యే..

- రోడ్డుపై ప్రయాణం అంటే నరకమే అంటున్న వాహనాదారులు
- అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు చెప్పిన శూన్యమే
- ఎమ్మెల్యే స్పందించి నూతన రోడ్డు నిర్మించాలి.. రోడ్డు నిర్మించకుంటే పరిగి నడిబొడ్డున నిరసన చేపడతాం..
- నారాయణపూర్ గ్రామ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి



పరిగి, సెప్టెంబర్ 18 (తెలంగాణ డైలీ న్యూస్): మా గ్రామాలకు రోడ్డును నిర్మించండి మహాప్రభో..!" అంటూ వికారాబాద్ జిల్లా పరిగి మండలం నారాయణపూర్, లక్ష్మీదేవి పల్లి గ్రామ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దెబ్బతిన్న రోడ్లతో తాము పడు తున్న ఇబ్బందులను వర్ణనాతీతంగా మారుతు న్నాయని, తక్షణమే ప్రభుత్వం స్పందించి రోడ్డును పునరుద్ధరించాల ని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ సందర్భంగా నారాయణ పుర్ గ్రామ సర్పంచ్ సత్యనారా యణరెడ్డి మాట్లాడుతూ.. తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాటల్లోనే వివరాలు ఇలా ఉన్నాయి. పరిగి మున్సిపల్ పరిధిలోని ఎర్రగడ్డపల్లి నుండి లక్ష్మీదేవిపల్లి గ్రామం వరకు ఉన్న ప్రధాన బీటీ రోడ్డు కాలక్రమేణా పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని సత్యనారాయణరెడ్డి తెలిపారు. రోడ్డుపై ఎక్కడ చూసినా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి, కంకర తేలి ప్రయాణించ డానికి వీలులేకుండా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వేసిన రోడ్డు పూర్తిగా ధ్వంసమవడంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించడం అంటేనే ప్రజలు హడలిపోతు న్నారని పేర్కొన్నారు.

నరకయాతన పడుతున్న ప్రయాణికులు..

ఈ రోడ్డు గుండా రోజువారీ రాకపోకలు సాగించే పాఠశాల విద్యార్థులు, రైతులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ తెలిపారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు నడిపే ప్రయాణికులు నిత్యం ప్రమా పాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వర్షాకాలంలో గుంతలు నీటితో నిండిపోయి రోడ్డు ఏ ప్రాంతంలో ఉందో కూడా తెలియని దుస్థితి నెలకొంటోం దని, అత్యవసర సమయాల్లో అంబులెన్సులు కూడా గ్రామానికి వచ్చే పరిస్థితి లేదని వాపోయారు.

ఈ రోడ్డుపై ప్రయాణం అంటే నరకమే - ఇరు గ్రామాల ప్రజలు

నారాయణ పూర్ గ్రామ ప్రజలు మాట్లాడు తూ... "ఈ రోడ్డుపై ప్రయాణం అంటేనే అదొక నరకమే అంటున్న వాహనాదారులు ప్రయాణికులు, రోడ్డు అధ్వాన్నంగా మారడం వల్ల ఆటోలు, ద్విచక్ర వాహనాలు తరచూ మరమ్మతులకు గురవుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా అనారోగ్యంతో ఉన్న రోగులను, గర్భిణీలను ఆసుపత్రికి తరలించే సమయం లో ఈ గుంతల రోడ్డు వల్ల వారు మరింత నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం..

రోడ్డు దుస్థితిపై స్థానిక అధికారులకు, ప్రజాప్రతినిధులకు అనేకసార్లు విన్నవించినా కనీస స్పందన లేదని సత్యనారాయణరెడ్డి విమర్శించారు. కేవలం హామీలతోనే కాలయాపన చేస్తున్నారే తప్ప, క్షేత్రస్థాయిలో సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. ఇప్పట కైనా జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికా రులు స్పందించి, తక్షణమే నిధులు మంజూం చేసి నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనియెడల గ్రామ ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్ర మాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కొత్తపల్లిలో ఘనంగా ప్రజా-పాలన దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్పంచ్ సుగుణసుందరి చిన్నయ్య



దోమ, సెప్టెంబర్ 18 (తెలంగాణ డైలీ న్యూస్) : దోమ మండలం కొత్తపల్లి గ్రామ పం చాయతీలో ప్రజా-పాలన దినోత్సవ వేడుక లను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పం చ్ బట్టోళ్ల సుగుణసుందరి చిన్నయ్య ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చి, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ బట్టోళ్ల సుగుణసుందరి చిన్నయ్య మాట్లాడు తూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే అసలైన పాలకులు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణం గా, వారికి జవాబుదారీతనంతో కూడిన పారదర్శక పాలన అందించడమే ప్రజాపాలన దినోత్సవ ముఖ్య ఉద్దేశం" అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ఎలాంటి జాప్యం లేకుండా నేరుగా అందాలనే లక్ష్యంతోనే మన ప్రభుత్వం ముందుకు వెళ్తోందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతీ నిరుపేద కుటుంబానికి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని, ఈ పాలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని సర్పంచ్ ఉద్ఘాటించారు. గ్రామాల్లో సమస్యల పరిష్కార ం కోసం ప్రజల చెంతకే పాలనను తీసుకు వచ్చిన ఘనత ప్రజాపాలన దినోత్సవ వేడుకల స్ఫూర్తి అని కొనియాడారు. గ్రామంలో తాగు నీరు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు వంటి మౌలిక వసతుల కల్పనతో పాటు అర్హులందరికీ సంక్షే మ పథకాలు అందేలా నిరంతరం శ్రమిసా ్తమని స్పష్టం చేశారు. గ్రామాభివృద్ధిలో ప్రజల ందరూ భాగస్వాములు కావాలని, అందరి ఐక్యతతో కొత్తపల్లిని అన్ని రంగాల్లో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందామని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పం చ్ విజయ బుగ్గయ్య గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, యువజన సంఘాల సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ పాయిజన్‌తో 26 మంది విద్యార్థులకు అస్వస్థత

మునిపల్లి : సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం పెద్దలోడి జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తో 26 మంది విద్యార్థులు అస్వస్థత కు గురయ్యారు. వీరిని సదాశివపేట, సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి మెరుగ్గానే ఉందని మునిపల్లి ఎంఈవో భీమ్ సింగ్ తెలిపారు. ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు పుట్టినరోజు సందర్భంగా బుధవారం రాత్రి ఉపాధ్యాయు డి ఇంటి వద్ద వండిన చికెన్ బిర్యానిని గురువారం పాఠశాలకు తీసుకు వచ్చి



విద్యార్థులకు పెట్టాడు. తిన్న వెంటనే విద్యార్థులు అస్వస్థతకు గురికాగా హుటాహు టినా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై



విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరు అనుమతితో విద్యార్థులకు భోజనం పెట్టారని నిలదీశారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయుడిపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

కరెంటు కోతలపై రగిలిన అన్నదాతలు

- పరిగి - మహబూబ్ నగర్ రహదారిపై రాస్తారోకో..
- ఎండిపోతున్న పంటలను పట్టించుకోరా.. అని మండిపడ్డ రైతులు..
- సీఎం, స్థానిక ఎమ్మెల్యే తీరుపై రైతన్నల నిప్పులు..
- రైతులకు బీఆర్ఎస్ నాయకుల మద్దతు

దోమ, సెప్టెంబర్ 18 (తెలంగాణ డైలీ న్యూస్) :
కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో కరెంటు కోతలు మళ్లీ ప్రారంభమయ్యా యని, కేసీఆర్ హయాంలో కళకళలాడిన పంటలు నేడు నీరులేక ఎండ ిపోతు న్నాయని రైతులు ఆరోపించారు. ?వికా రాబాద్ జిల్లా దోమ మండలం మోత్కూరు గ్రామంలో విద్యుత్ కోతల అరాచకం తారా స్థాయికి చేరడంతో విసిగిపోయిన రైతులు రోడ్డెక్కి తీవ్ర నిరసన తెలిపారు. గ్రామంలో నిత్యం జరుగుతున్న విపరీతమైన కరెంటు కోతలతో సాగునీరు అందక తమ కష్టార్జిత ంమైన వరి పంటలు కళ్లెదుటే ఎండిపో తున్నాయని ఆవేదన చెందుతూ, అన్నదాతలు అందరూ ఒక్కటయ్యారు. పరిగి – మహబూ బ్ నగర్ ప్రధాన రహదారిపై పెద్దఎత్తున బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ ఆందోళ నతో ప్రధాన రహదారిపై కిలోమీటర్ల మేర భారీగా వాహనాలు నిలిచిపోయా యి. రాకపోకలు పూర్తిగా స్తంభించిపోవడంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొన్నారు. ఈ సందర్భంగా మోత్కూరు రైతులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై, మరియు స్థానిక ఎమ్మెల్యేపై తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. ఎన్నికల



సమయంలో ఓట్ల కోసం ఇంటింటికి తిరిగి ఇరవై నాలుగు గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తామని, వ్యవసాయాన్ని పండగ చేస్తామని పెద్ద పెద్ద మాటలు చెప్పిన కాంగ్రెస్ నాయకులు, అధికారంలోకి రాగానే రైతుల మోసగించారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలన్నీ గాలికి వదిలేశారని, కాంగ్రె స్ పాలనలో రైతుల బతుకులు మళ్లీ రోడ్డున పడ్డాయని ధ్వజమెత్తారు. స్థానిక ఎమ్మెల్యే సైతం ప్రజల సమస్యలను గాలికొదిలేశారని, కష్టకాలంలో తమను ఆదుకోవడానికి రాని ప్రజాప్రతినిధులు మాకెందుకని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.కరెంట్ కోతల వల్ల మోటార్లు, బోర్లన్నీ కాలిపోతున్నాయని, లక్షలు ఖర్చు పెట్టి సాగు చేసిన వరి పంట నెర్రెలు బారి ఎండిపోతుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోవడం దారుణమని రైతులు వాపో యారు. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలని డిమాండ్ చేశారు. బాధ్యత గల విద్యుత్ అధికారులు స్వయంగా ఘటనా స్థలానికి వచ్చి, ఇకపై ఎలాంటి కోతలు లేకుం



డా నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తామని లిఖితపూర్వక హామీ ఇచ్చే వరకు ఈ ధర్నాను విరమించేది లేదని రైతులు ఖరాఖండిగా తేల్చిచెప్పారుఈ రైతుల ఆందోళనకు స్థానిక బీఆర్ఎస్ నాయకులు సంఘీభావం ప్రకటించి రంగంలోకి దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థా యిలో విమర్శలు గుప్పించారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయానికి ఎలాం టి కోతలు లేకుండా నిరంతరం నాణ్యమైన కరెంటు అందించామని, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే రాష్ట్రంలో మళ్లీ చీకటి రోజులు వచ్చాయని దుయ్యబ ట్టారు. కాంగ్రెస్ నేతల చేతకానితనం, నిర్లక్ష్య వైఖరి వల్లే నేడు రాష్ట్రవ్యాప్తంగా రైతులు రోడ్డె క్కి ధర్నాలు చేయాల్సిన దుస్థితి దాపురించిందని ఆరోపించారు. ఎన్నికల సమ యంలో అమలు సాధ్యం కాని మాయ మాట లు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పెద్దలు, ఇప్పుడు అన్నదాతల కన్నీళ్లను చూసి కూడా స్పందించకపోవడం దారుణమని మండిపడ్డారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పం దించి మోత్కూరులో విద్యుత్ సరఫరాను సరి చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని తీవ్రంగా హెచ్చ రించారు. రైతులు రహదారిని దిగ్బం ధించడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, ఆందోళనకారులతో చర్చలు జరిపేందుకు ప్రయత్నించారు.

ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరి ంచడానికి పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. అధికారుల నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు తాము కదిలేది లేదని రైతులు భీష్మించుకు కూర్చోవడంతో మోత్కూరులో ఉద్రిక్తత నెలకొంది.

ఉదయం ఖాళీ కడుపుతో వ్యాయామం చేస్తే కొవ్వు ఎక్కువగా కరుగుతుందా నిజమెంత



ఉదయం నిద్రలేచిన వెంటనే ఏమీ తినకుండా వ్యాయామం చేయడం వల్ల శరీరంలో నిల్వ ఉన్న కొవ్వు ఎక్కువగా వినియోగమవుతుందని చాలామంది నమ్ము తారు. అందుకే బరువు తగ్గాలని కోరుకు నేవారు ఖాళీ కడుపుతో నడక, జాగింగ్ లేదా ఇతర వ్యాయామాలు చేస్తుంటారు. అయితే ఖాళీ కడుపుతో వ్యాయామం చేయడం ప్రతి ఒక్కరికీ, ప్రతి రకమైన వ్యాయామానికీ సరిపోదు. వ్యాయామం చేసే తీవ్రత, శరీరం లోని శక్తి నిల్వలు, ఆరోగ్య పరిస్థితి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. ముఖ్యంగా ఎక్కువ తీవ్రతతో చేసే వ్యాయా మాల విషయంలో సరైన శక్తి లేకపోవడం వల్ల అలసట, తల తిరగడం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుంది.

కేలరీల సమతుల్యత ముఖ్యం..
రాత్రి 8 నుంచి మరుసటి రోజు ఉదయం వరకు సుమారుగా 10 గంటల పాటు ఆహా రం తీసుకోకుండా ఉన్న తర్వాత ఉదయం శరీరంలో కాలేయంలోని నిల్వ కార్బోహైడ్రేట్లు కొంతవరకు తగ్గిపోతాయి. ఇన్సులిన్ స్థాయి లు కూడా తక్కువగా ఉంటాయి. దీంతో శరీరం శక్తి కోసం నిల్వ ఉన్న కొవ్వు ఆమ్లాల ను ఎక్కువగా ఉపయోగించుకునే పరిస్థితి ఏర్పడుతుంది. తక్కువ నుంచి మితమైన తీవ్రతతో చేసే నడక, తేలికపాటి జాగింగ్, సున్నితమైన యోగా వంటి వ్యాయామాల్లో ఖాళీ కడుపుతో ఉన్నప్పుడు కొవ్వును ఇంధనంగా ఉపయోగించే శాతం పెరుగుతు ంది. అయితే వ్యాయామం చేసే సమయంలో కొవ్వు ఎక్కువగా ఖర్చవడం, దీర్ఘకాలంలో శరీరంలోని కొవ్వు తగ్గడం రెండూ ఒకటే కాదు. దీర్ఘకాలిక బరువు తగ్గుదలలో రోజంతా తీసుకునే, ఖర్చు చేసే కేలరీల సమతుల్యత కీలకంగా ఉంటుంది.

ప్రతికూల ప్రభావాలు కలిగే అవకాశం..
ఖాళీ కడుపుతో చేసే వ్యాయామం కొన్ని సందర్భాల్లో ప్రతికూల ప్రభావాలను కలిగించే అవకాశాలు ఉంటాయి. కాలేయంలోని శక్తి నిల్వలు తక్కువగా ఉన్న సమయంలో అధిక తీవ్రతతో బరువులు ఎత్తడం లేదా వేగంగా వ్యాయామం చేయడం వల్ల శరీరం శక్తి కోసం కండరాల్లోని భాగాలను ఉపయోగించే పరిస్థితి ఏర్పడుతుంది. ఖాళీ కడుపుతో వ్యాయామం చేయడం వల్ల ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ పెరుగుతుంది. దీర్ఘకాలిక ఒత్తిడి, నిద్రలేమి వంటి సమస్యలు ఉన్నవారిలో ఇది మరింత అలసటకు దారితీస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గితే తల తిరగడం, వికారం, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కూడా కనిపించే అవకాశం ఉంటుంది.

ఆహారంతో సమన్వయం ఉండాలి..
అందువల్ల వ్యాయామం చేసే విధానాన్ని దానికి తగిన ఆహారంతో సమన్వయం చేసుకోవడం ముఖ్యం. వేగంగా నడవడం, తేలికపాటి సైక్లింగ్, తక్కువ తీవ్రతతో చేసే కదలికలు వంటి వ్యాయామాలను ఆరోగ్యంగా ఉన్న కొందరు వ్యక్తులు ఖాళీ కడుపుతో చేయవచ్చు. అయితే బరువులు ఎత్తడం, అధిక తీవ్రతతో చేసే వ్యాయామాలు, వేగవంతమైన విరామ వ్యాయామాలు లేదా గంటకు పైగా సాగే పరుగులు వంటి వాటికి శరీరానికి తగిన శక్తి అవసరం. ఇలాంటి సందర్భాల్లో వ్యాయామానికి 30 నుంచి 45 నిమిషాల ముందు తేలికపాటి కార్బోహైడ్రేట్లు ఉన్న ఆహారం తీసుకోవడం ఉపయోగకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

ధారూర్‌లో అధికారుల నిర్లక్ష్యం

- జెండా ఆవిష్కరణకు ఆలస్యంగా హాజరైన ఏపీఎం

ధారూర్, సెప్టెంబర్ (తెలంగాణ డైలీ న్యూస్) :
ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా ధారూర్ మండల కేంద్రంలో అధికారుల నిర్లక్ష్యం తారస్థాయికి చేరింది. జాతీయ ప్రాధాన్యత కలిగిన వేడుకలోనూ అధికారుల తీరు మారకపోవడంపై స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని మహిళా సమై క్య కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమా నికి ఏపీఎం మంజుల వాణి నిర్లక్ష్యంగా వ్యవ



హరించారు. ఉదయం సరిగ్గా 10 గంటలకు జెండా ఆవిష్కరించాల్సి ఉండగా.. ఆమె సమ యానికి రాకపోవడంతో మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానికులు దాదాపు అర్ధగంట పాటు రోడ్డుపైనే వేచి చూడాల్సి వచ్చింది. ఎట్టకేలకు ఉదయం 10:23 గంటలకు ఆమె వచ్చి తూతూమంత్రంగా జెండా ఆవిష్కరణ తంతు ముగించారు.జాతీయ పండుగ రోజునే అధికారుల ఈ రకమైన ప్రవర్తనపై స్థానిక ప్రజాప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశా రు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు, జాతీయ వేడుకలకు ఏమాత్రం విలువని వ్వకుండా బాధ్యతరాహిత్యంగా ప్రవర్తి స్తున్నా రంటూ మండిపడ్డారు. ?ఈ సంద ర్భంగా వివిధ ప్రజాసంఘాల నాయకులు మాట్లాడు తూ తీవ్రంగా స్పందించారు. గతం లోనూ ఇదే ఏపీఎం విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిం చినట్లు అనేకసార్లు ఆరోపణలు వచ్చినా అధికారుల్లో మార్పు రావడం లేదు. ఇప్పట ికైనా జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పంది ంచి.. సమయపాలన పాటించని ఏపీఎం మంజుల వాణిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్ర మాలు చేపడతామని" హెచ్చరించారు.జాతీ య జెండా వందనానికి కూడా సమయా నికి రాని అధికారులతో ప్రజలకు జరిగే మేలు ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

టూరెట్ సిండ్రోమ్ అంటే ఏమిటి లక్షణాలు ఎలా ఉంటాయి



టూరెట్ సిండ్రోమ్ ఉన్నవారు బహిరంగ ప్రదేశాల్లో తమకు వచ్చే అసంకల్పిత కదలి కలు, శబ్దాలను కొంతకాలం అదుపులో ఉంచగలిగినప్పటికీ, అందుకోసం వారు తీవ్ర మానసిక ఒత్తిడిని ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ పరిస్థితిలో కనిపించే టిక్స్ అంటే పదేపదే జరిగే కదలికలు లేదా శబ్దాలు. ఇవి వ్యక్తి పూర్తిగా తన ఇష్టంతో చేసే చర్యలు కావు. కొంతసేపు వాటిని అణచివేసిన తర్వాత ఇంటికి చేరుకున్నప్పుడు ఒక్కసారిగా ఎక్కువ గా కనిపిస్తాయి. అందుకే బయట ప్రశాం తంగా కనిపిస్తున్నారని ఆ వ్యక్తికి టూరెట్ సిండ్రోమ్ లేదని భావించడం సరైంది కాదు. టూరెట్ సిండ్రోమ్ లక్షణాలు ప్రతి ఒక్కరిలో ఒకేలా ఉండవు. కొందరిలో కళ్లను పదేపదే మూయడం, భుజాలు ఎగరేయడం, ముఖ కదలికలు వంటి కదలికలు కనిపిస్తే, మరికొ ందరిలో అనేక కండరాలు కలిసి పనిచేసే సం క్లిష్ట కదలికలు కనిపిస్తాయి. గొంతు సరిచే సుకోవడం, ముక్కు పీల్చడం, పదాలు లేదా శబ్దాలను పునరావృతం చేయడం వంటి శబ్ద సంబంధమైన టిక్స్ కూడా ఉంటాయి. ఒత్తిడి, నిద్రలేమి, అనారోగ్యం వంటి పరిస్థితులతో టిక్స్ తీవ్రత పెరిగే అవకాశం ఉంటుంది. అయితే సంగీతం వాయించడం, క్రీడలు ఆడ డం వంటి పనుల్లో పూర్తిగా నిమగ్నమైనప్పుడు కొందరిలో టిక్స్ తక్కువగా కనిపిస్తాయి.

లక్షణాలను అణచివేయడం వీలు కాదు..
ఈ లక్షణాలను అణచివేయడం సాధ్యమైన ప్పటికీ అది సులభమైన ప్రక్రియ కాదు. టిక్స్ వచ్చే ముందు గొంతులో ఏదో పేరుకుపో తున్నట్లుగా లేదా ప్రత్యేకమైన ఒత్తిడి అనిపిస్తు ంది. ప్రవర్తనా చికిత్స ద్వారా ఇలాంటి ముందస్తు సంకేతాలను గుర్తించడం, టిక్స్ ఎప్పుడు ఎక్కువగా వస్తాయో తెలుసుకోవడం, వాటికి బదులుగా మరో స్పందనను ఉపయో గించడం నేర్పిస్తారు. ఉదాహరణకు గొంతు సరిచేసుకునే టిక్ వచ్చే ముందు నెమ్మదిగా ముక్కుతో శ్వాస తీసుకోవడం, నోరు మూసి ఉంచడం వంటి పద్ధతులు ఉపయోగించవ చ్చు. ఇలా శరీరంలోని సహజమైన స్వీయ నియంత్రణ సామర్థ్యాన్ని ఉపయోగించు కోవడం ద్వారా టిక్స్ తీవ్రతను తగ్గించేందుకు ప్రయత్నిస్తారు.కారణాలేంటి..
టూరెట్ సిండ్రోమ్ కారణం పూర్తిగా స్పష్టంగా తెలియకపోయినా, జన్యుపరమైన, పర్యావరణ అంశాలు దాని అభివృద్ధిలో కీలకపాత్ర పోషి స్తాయని పరిశోధకులు చెబుతున్నారు. ప్రపం చవ్యాప్తంగా పిల్లల్లో ఒక శాతానికి లోపే ఈ పరిస్థితి కనిపిస్తుందని అంచనాలు చెబుతు న్నాయి. టూరెట్ సిండ్రోమ్ ఉన్నవారిలో ఆందోళన, ఏకాగ్రత సమస్యలు, బలవంతపు ఆలోచనలు వంటి ఇతర సమస్యలు కూడా ఉంటాయి. ఇవి కొన్నిసార్లు టిక్స్ కంటే వారి చదువు, స్నేహాలు, రోజువారీ జీవితంపై ఎక్కు వ ప్రభావం చూపుతాయి. టిక్స్‌ను కొంత కాలం నియంత్రించగలరనే కారణంతో వారిని నటిస్తున్నారని లేదా సమస్యను కావా లనే చేస్తున్నారని భావించకూడదు. ఈ పరిస్థితిపై అవగాహన పెంచడం ద్వారా అపోహలు, సామాజిక వివక్ష తగ్గించడం తోపాటు, అవసరమైన వారికి సరైన చికిత్స అందేలా ప్రోత్సహించవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు.

చేవెళ్ల ట్రెజరీ కార్యాలయంలో ఏసీబీ దాడులు

- అధికారులు లంచం డిమాండ్ చేస్తే... ఏసీబీకి ఫిర్యాదు చేయండి

చేవెళ్ల, సెప్టెంబర్ 18 (తెలంగాణ డైలీ న్యూస్) :
?రూ. లక్ష లంచం తీసుకుంటూ అధికారుల పట్టివేత, రికార్డుల పరిశీలన ?రంగారెడ్డి జిల్లా చేవెళ్ల డివిజనల్ సబ్ ట్రెజరీ కార్యా లయంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. ప్రభుత్వ పనుల నిమిత్తం ఒక బాధితుడిని మూడు లక్షల రూపాయల లంచం డిమాండ్ చేయగా, అందులో మొదటి విడతగా ఒక లక్ష రూపాయలు తీసుకుంటున్న సమయంలో సంబంధిత అధికారులను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బాధితుడి నుంచి అందిన ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు ముందస్తు ప్రణాళికతో ట్రెజరీ కార్యాలయంలో సోదాలు నిర్వహించి, లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. దాడుల అనంతరం కార్యాల యంలోని కీలక రికార్డులను పరిశీలించి పూర్తి స్థాయి విచారణ చేపట్టారు. లంచం డిమాండ్ చేసిన అధికారులపై తగు కేసులు నమోదు చేసి, తదుపరి చర్యల్లో భాగంగా వారిని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచ నున్నట్లు



అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ కార్యాల యాల్లో సేవల కోసం ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు భయపడకుండా వెంటనే అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేయాలని ఈ సంద ర్భంగా అధికారులు సూచించారు. ?ఈ సంద ర్భంగా ఏసీబీ అధికారులు మాట్లాడు తూ. లంచగొండి అధికారులను గట్టిగా హెచ్చరి ంచారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల కు సేవ చేయడానికే ఉన్నారే తప్ప, అక్రమ సంపాదన కోసం కాదని స్పష్టం చేశారు. ఎంతటివారైనా సరే ప్రజలను ఇబ్బంది పెడుతూ లంచాలు డిమాండ్ చేస్తే ఉపేక్షించేది లేదని, భవిష్యత్తులోనూ ఇలాంటి దాడులు కొనసాగు తాయని హెచ్చరించారు.
ప్రభుత్వ కార్యాల యాల్లో సేవల కోసం ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు భయపడకుండా వెంటనే అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయి ంచి ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా అధికారులు సూచించారు.

పనిచేయని ఆర్టీఏ హెల్ప్ డెస్క్‌లు



సిటీబ్యూరో, నగరంలోని ఆర్టీఏ కార్యాలయా ల్లో వాహనదారుల సేవల సమాచారం కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లు పనిచేయడం లేదు. దరఖాస్తుదారులు పలు సేవల సమా చారం కోసం కార్యాలయాల్లోకి వస్తే సంబం ధిత హెల్ప్‌డెస్క్‌ల్లో సిబ్బంది అందుబాటులో ఉండటం లేదు. దీంతో ఏ సేవకు ఏం ఫాం అవసరం పడుతుందో తెలియక దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది.బండ్లగూడ, కూక ట్‌పల్లి, మేడ్చల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లు అలంకారప్రాయంగా మారాయని వాహ నదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోజుకు పలు సేవలపై సుమారు 150 మంది వరకు వస్తుంటారు. వారికి కేటాయించిన స్లాట్స్ ఆధారంగా సేవలు పొందాల్సి ఉంటు ంది.కానీ హెల్ప్ డెస్క్ సిబ్బంది దురుసుగా మాట్లాడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఈ కార్యాలయాల్లో దళారుల ప్రమేయం లేకుండా ఏ పని ముగియడం లేదని వాహన దారులు చెబుతున్నారు. ఉన్నతా ధికారులు స్పందించి సదరు కార్యాలయాల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేస్తున్నారు.

మిడ్జిల్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

- బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు..
- పార్టీ కండువక అప్పి పార్టీలోకి ఆహ్వానించడం మాజీ మంత్రి



మిడ్జిల్, సెప్టెంబర్ 13 (తెలంగాణ డైలీ న్యూస్) : రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్న వేళ, మిడ్జిల్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అధికార పార్టీ వైఫల్యాలపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతుండటంతో పాటు, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పాలనలోని సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు నాయకులు గులాబీ కండువా కప్పుకున్నారు. ?మిడ్జిల్ మండల పరిధిలోని బైరంపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ విధానాలతో విసిగి పోయిన నాయకులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. బైరంపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకులు బండారు పెద్ద ఎల్లయ్య, లకుమల నరేష్, కోర్నె శ్రీశైలం, గొడుగు వెంకటేష్, పోలె శివ తదితరులు తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సి. లక్ష్మారెడ్డి స్వయంగా వీరందరికీ గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని, అందరం కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మండిఎ డ్డారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను నమ్మించి, అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ?రాష్ట్రంలో సంక్షేమ పథకాలు నిలిచిపోయాయని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.?కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలను ప్రజలు ఇప్పటికీ గుర్తుచేసుకుంటున్నారని తెలిపారు.కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం అపహాస్యమవుతోందని, ప్రతిపక్ష నాయకులు, కార్యకర్తలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి అందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

?బైరంపల్లి గ్రామం నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు ప్రారంభ మవ్వడం శుభపరిణామమని, రాబోయే రోజు ల్లో మిడ్జిల్ మండలంలో పార్టీ మరింత బలప డుతుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపా డుకుంటామని, వారి సంక్షేమానికి ఎప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ?ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోపాల్ ముదిరాజ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ కాడయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటయ్య ముదిరాజ్, వెంకటయ్య గౌడ్, యాదయ్య గౌడ్, మల్లేష్, కృష్ణ ప్రసాద్, నారాయణ, భాగం రాములు, పరశురాములు, స్థానిక బీఆర్ఎస్ కార్యక ర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

అధికారి బల్లపై వీధి కుక్కలను వదిలిన యువసేన నేతలు



ముంబై: వీధి కుక్కల సమస్య గురించి అధికారి పట్టించుకోకపోవడంతో యువసేన నేతలు వినూత్నంగా నిరసన తెలిపారు. వీధి కుక్కలను పట్టి సంచుల్లో తెచ్చి అధికారి బల్లపై వాటిని వదిలేరు. ఇది చూసి ఆ అధికారి షాక్ అయ్యారు. అలాగే ఆయన మెడలో నోట్ల దండలు వేసేందుకు యువసేన నేతలు ప్రయత్నించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మహారాష్ట్రలోని నాసిక్‌లో ఈ సంఘటన జరిగింది. సెప్టెంబర్ 15న ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ)కు చెందిన యువసేన కార్యకర్తలు నిఫాద్ నగర్ పంచాయతీ కార్యాలయానికి చేరుకున్నారు. యువసేన జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రంధవే ఒక సంచిని విప్పారు. అందులో ఉన్న చిన్న కుక్కను అధికారి ధీరజ్ భ్రమే టేబుల్‌పై వదిలారు. షాకైన ఆ అధికారి తన కుర్చీ నుంచి లేచి వెనక్కి జరిగారు.కాగా, మరో సంచిలో తెచ్చిన వీధి కుక్కను కూడా ఆ అధికారి బల్లపై విక్రమ్ వదిలారు. అది భయంతో ఆ టేబుల్‌పై ఒక మూలలో కూర్చొన్నది. ఆ తర్వాత తన బృందంతో కలిసి రూ.20 నోట్లతో చేసిన దండలను అధికారి ధీరజ్ మెడలో వేసేందుకు విక్రమ్ ప్రయత్నించారు. అయితే ఆ కార్యాలయంలోని కొందరు అధికారులు ఆ ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ వాగ్వాదం జరిగింది. పంచాయతీ కార్యాలయం సిబ్బంది ఆ కుక్కలను బయటకు తీసుకెళ్లారు.

గిరిజన హాస్టళ్లలో బాలికలకు ప్రెగ్నెన్సీ పరీక్షలు.




మహారాష్ట్ర: మహారాష్ట్రలోని కొన్ని గిరిజన హాస్టళ్లలో బాలికలకు ప్రెగ్నెన్సీ పరీక్షలు నిర్వహిస్తున్నారని సీజేపీ ఫౌండర్ అభిజీత్ దీప్కే ఆరోపించారు. ఈ అంశంపై దీప్కే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో హాస్టళ్లలోని మౌలిక వసతులపై ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇంటినుంచి హాస్టల్‌కు తిరిగి వచ్చిన బాలికలకు గర్భ ఓస్త పరీక్షలు నిర్వహించడాన్ని ఆయన తప్పుబట్టారు. అభిజీత్ దీప్కే తాజాగా మహారాష్ట్ర, నాగ్‌పూర్‌లోని ఒక గిరిజన బాలికల హాస్టల్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడి బాలికలు హాస్టల్‌లో ఉన్న పరిస్థితులపై దీప్కేకు వివరించారు. ఒక బాలిక మాట్లాడుతూ.. తాను ఇంటి నుంచి సెలవుల తర్వాత హాస్టల్‌కు రాగానే తమ మేడమ్ ప్రెగ్నెన్సీ పరీక్ష కోసం తనను ఆస్పత్రికి పంపించిందని వివరించారు. మేడమ్ సూచన మేరకు తన సోదరుడితో కలిసి ప్రెగ్నెన్సీ పరీక్ష కోసం హాస్పిటల్‌కు పంపించిందన్నారు. అక్కడ పరీక్ష కోసం అందరూ పెళ్లైన మహిళలే ఉన్నారని, వాళ్లంతా తనను తప్పుగా చూశారని ఆ బాలిక ఆవేదన వ్యక్తం చేసింది. మరో విద్యార్థిని కూడా ఇదే తరహా ఫిర్యాదు చేసింది.తాను హాస్టల్‌లో చేరగానే తనను కూడా ప్రెగ్నెన్సీ పరీక్ష కోసం పంపించారని ఆవేదన వ్యక్తం చేసింది. బాలికలు సెలవుల్లో ఇంటికి వెళ్లొచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికీ ఇలా ప్రెగ్నెన్సీ పరీక్షలు నిర్వహించడం తప్పనిసరి అని పలువురు విద్యార్థినులు తెలిపారు. దీంతో ఈ అంశంపై అభిజీత్ దీప్కే ఆగ్రహం వ్యక్తం చేశారు.

జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్ ఇద్దరు ఉగ్రవాదులు హతం



న్యూ ఢిల్లీ : జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల కదలికలపై భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఉధంపూర్ జిల్లాలోని మజల్తా ప్రాంతంలోని బ్రెట్టల్ సో హన్, ఖబ్బన్ అటవీ ప్రాంతాల్లో ఈ ఎన్‌కౌ ంటర్ జరిగింది. అయితే వారికి పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న జైషే మహమ్మద్ (జేవీ)తో సంబంధాలున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు.బ్రాటెల్ సోన్, ఖబ్బన్ అటవీప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారని పక్కా సమాచారం అందడంతో భద్రతా బలగాలు రంగంలోకి దిగాయి. సుమారు రాత్రి 9 గంటల సమయంలో సైన్యానికి చెందిన వైట్ నైట్ కార్ప్స్, జమ్మూకశ్మీర్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టాయి. నిర్దిష్ట ప్రాంతాన్ని చుట్టుముట్టి గాలింపు ప్రారంభించారు. ఆపరేషన్ మొదలైన కాసేపటికే ఉగ్రవాదుల స్థావరం లక్ష్యంగా భద్రతాబలగాలు కాల్పులు జరిపాయి. పేలుళ్ల శబ్దాలు కూడా అటవీప్రాంతంలో వినిపించాయి. అయితే గురువారం ఉదయం భద్రతా వలయాన్ని తప్పించుకునేందుకు ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. దీంతో ఇరువర్గాల మధ్య భీకరంగా కాల్పులు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపాయి. ఈ కాల్పుల్లో ఇప్పటివరకు ఇద్దరు ఉగ్రవాదులు హతమైనట్లు చెప్పారు. అదనపు బలగాలతో అటవీ ప్రాంతాన్ని నలువైపులా దిగ్బంధించినట్లు తెలిపారు.నసాగుతున్న ఆపరేషన్‌అదనపు బలగాలను ఘటనాస్థలికి తరలించి గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఇద్దరు ఉగ్రవాదులు హతమైనప్పటికీ, ప్రాంతంలో మరెవరైనా దాక్కున్నారా అనే కోణంలో ఆపరేషన్ కొనసాగుతోంది. ఆపరేషన్ పూర్తిగా ముగియలేదని సైన్యం స్పష్టం చేసింది. మిగిలిన ముప్పును గుర్తించి నిర్వీర్యం చేసేందుకు భద్రతా బలగాలు ఆ ప్రాంతంలో మోహరించి ఉన్నాయని వైట్ నైట్ కార్ప్స్ తెలిపింది. హతమైన వారి గుర్తింపు, ఇతర వివరాలపై అధికారికంగా మరింత సమాచారం వెలువడాల్సి ఉందిలష్కరే ఉగ్రవాది హతంఇటీవల దక్షిణ కశ్మీర్‌లోని సైద్‌పొరా ప్రాంతంలో భారీ ఎన్‌కౌంటర్‌లో లష్కరే తోయిబా (లాజు) ఉగ్రవాదిని భద్రతా బలగాలు హతమార్చాయి. జులై 8న ఐదు రోజుగా దాక్కొని ఉన్న ఎల్ఈటీ ఉగ్రవాదని ఎన్‌కౌంటర్‌లో మట్టుబెట్టాయి. షోపియాన్‌లోని సైద్‌పొరా ప్రాంతంలోని దట్టమైన పండ్ల తోటలో ఇద్దరు ఉగ్రవాదులు నదుచుకుంటూ వెళ్తున్న దృశ్యాలు నిఘా కెమెరాల్లో రికార్డైంది. లష్కరే కమాండర్ జాకీర్ గనాయ్, అతని అనుచరుడు లతీఫ్ భట్ సంచరిస్తున్నట్లు గుర్తించారు. దీంతో జులై 3న షోపియాన్ స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ (ఎస్ఓజీ), ఆర్మీకి దళాలు సంయుక్తంగా ఈ సెర్చ్ ఆపరేషన్?ను ప్రారంభించాయి. ఆ ప్రాంతాన్ని పూర్తిగా చుట్టుముట్టి జల్లెడ పట్టాయి. రాత్రి వేళల్లో సైతం ఆపరేషన్ నిరాటంకంగా కొనసాగేలా ఆ ప్రాంతమంతా ప్రత్యేక లైట్లను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు.ఈ క్రమంలోనే జులై 8 ఉదయం ఉగ్రవాదులు బలగాలకు తారసపడగా కాల్పులు జరిపారుయ. వాటికి ప్రతిగా భద్రతా బలగాలు కూడా ఎదురుకాల్పులు జరిపాయి. ఇరువర్గాల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఆ తర్వాత ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతం సమీపంలో ఉగ్రవాది మృతదేహాన్ని గుర్తించారు. అతడిని జాకిర్ అహ్మద్ గనీగా గుర్తించారు. ఘటనాస్థలికి సమీపంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి గుర్తించినట్లు పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. మరో ఉగ్రవాది లతీఫ్ కోసం భద్రతా దళాలు గాలింపు చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా మేలో దేశాన్ని కుదిపేసిన పుల్వామా ఉగ్రదాడి ప్రధాన సూత్రధారి అర్షుమంద్ గుల్జార్ అలియాస్ బుర్హాన్ హంజా పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో హతమైనట్లు తెలిసింది. గుర్తుతెలియని దుండగులు జరిపిన కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన హంజా, రావల్పిండి కంబైన్డ్ మిలిటరీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

ఉగ్రవాదం విషయంలో భారత్ ఇక కేవలం ఖండనలకే పరిమితం కాదు



న్యూ ఢిల్లీ : ఉగ్రవాదంపై 'జీరో టాలరెన్స్' విధానాన్ని క్షేత్రస్థాయిలో దృఢంగా అమలు చేయడం దేశంలోనే తొలిసారిగా ప్రధాని నరేంద్ర మోదీ హయాంలోనే జరిగిందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. జాతీయ భద్రతా సవాళ్లకు సంబంధించి భారత్ కేవలం దౌత్యపరమైన ఖండనలకే పరిమితం కాకుండా నిర్ణయాత్మకమైన, శక్తివంతమైన సమాధానాల ను ఇచ్చే స్థాయికి ఎదిగిందని పేర్కొన్నారు. మోదీ హయాంలోనే దేశంలో నక్సలిజం నిర్మూ లించామని గుర్తు చేశారు. ఈశాన్య ప్రాంతంలో దశాబ్దాల నాటి వివాదాలు శాంతి ఒప్పందాల ద్వారా పరిష్కారమయ్యా యని వెల్లడించారు. అలాగే దేశ సరిహద్దులు సురక్షితంగా ఉన్నాయని స్పష్టం చేశారు. అంతర్గత భద్రత, సరిహద్దు నిర్వహణలో మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలను ఈ సందర్భంగా అమిత్ షా ప్రస్తావించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో సుదీర్ఘ పోస్ట్ పెట్టారు."ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఉగ్రవాదంపై 'జీరో టాలరెన్స్' విధానం క్షేత్రస్థాయిలో అమలు కావడాన్ని దేశం మొదటిసారిగా చూసింది. ఆర్టికల్ 370 రద్దు, సర్జికల్ స్ట్రైక్స్, వైమానిక దాడులు, ఆపరేషన్ సిందూర్ వంటి నిర్ణయాలు జాతీయ భద్రతా సవాళ్లకు సంబం ధించి భారత్ ఇక కేవలం దౌత్యప రమైన ఖండనలకే పరిమితం కాదని నిరూపించాయి. నిర్ణయా త్మకమైన సమాధా నాలను ఇస్తుందని ప్రపంచానికి చాటి చెప్పాయి. దేశంలో అంతర్గత తిరుగుబాట్లను సమర్థవ ంతంగా అదుపు చేశాం. అలాగే దీర్ఘకాలిక ప్రాదేశిక, జాతిపరమైన సమస్యలు పరిష్కారం దిశగా సాగుతున్నాయి. నక్సలిజాన్ని నిర్మూలి ంచాం. ఈశాన్య ప్రాంతంలో దశాబ్దాల నాటి వివాదాలు శాంతి ఒప్పందాల ద్వారా పరిష్కార మయ్యాయి. దేశ సరిహద్దులు సురక్షితంగా ఉన్నాయి. దేశ అభివృద్ధి అజెండాలో జాతీయ భద్రత అనేది ఒక కీలకమైన పునాది. "మరోవైపు, హైదరాబాద్ సంస్థానాన్ని భారత్‌లో విలీనం చేసేందుకు నిజాంలు, రజాకార్ల క్రూర పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరులకు కేంద్ర హోం అమిత్ షా నివాళులర్పించారు. ఈ క్రమంలో కర్ణాటక ప్రజలకు హైదరాబాద్ విమోచన దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ చారిత్రక దినం భావి తరాలకు దేశభక్తి, ధైర్యసాహసాల స్ఫూర్తిని నిరంతరం గుర్తుచేస్తుందని పేర్కొన్నారు. "హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా కర్ణాటక ప్రజలకు శుభాకాంక్షలు. అవిభక్త భారతదేశాన్ని నిర్మించే క్రమంలో నిజాంలు, రజాకార్ల క్రూర పాలనను అంతం చేసిన స్వేచ్ఛా కాంక్ష, దేశభక్తి అనే అజేయమైన స్ఫూర్తిని ఈ రోజు భావి తరాలకు గుర్తుచేస్తూనే ఉంటుంది. స్వాతంత్ర్య పోరాట అమరవీరులకు వందనాలు." అని ఎక్స్‌లో అమిత్ షా మరో పోస్ట్ పెట్టారు.

12వ తరగతి చదివారు, డాక్టర్లుగా వైద్యం చేస్తున్నారు.. 8 మంది అరెస్ట్



గాంధీనగర్: కొందరు వ్యక్తులు కేవలం 12వ తరగతి మాత్రమే చదివారు. అయినప్పటికీ డాక్టర్లుగా చెలామణి అవుతూ వైద్యం చేస్తున్నారు. కొన్ని క్లినిక్‌లపై ఆరోపణలు రావడంతో ఆరోగ్య శాఖ అధికారులు, పోలీసులు కలిసి సంయుక్తంగా రైడ్ చేశారు. వైద్య డిగ్రీలు లేకుండా వైద్యులుగా నటిస్తూ చికిత్సలు అందిస్తున్న 8 మందిని అరెస్ట్ చేశారు.గుజరాత్‌లోని సూరత్‌లో ఈ సంఘటన జరిగింది. పాండేసరా ప్రాంతంలోని పలు క్లినిక్స్‌కు చెందిన వ్యక్తులు సరైన వైద్య అర్హతలు లేకుండా వైద్యులుగా చెలామణి అవుతూ రోగులకు చికిత్స అందిస్తున్నారు. దీనిపై అధికారులకు ఫిర్యాదులు అందాయి.కాగా, సూరత్ నగర పోలీసుల స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ (ఎస్ఓజీ), జిల్లా ఆరోగ్య శాఖ సంయుక్తంగా స్పెషల్ ఆపరేషన్ చేపట్టింది. పాండేసరా ప్రాంతంలోని ఎనిమిది వేర్వేరు క్లినిక్‌లపై ఈ బృందాలు రైడ్ చేశాయి. అవసరమైన వైద్య అర్హతలు లేకపోయినా కొందరు వ్యక్తులు వాటిని నిర్వహిస్తున్నట్లు తనిఖీల్లో తెలుసుకున్నారు. ఎనిమిది మంది నిందితులను అరెస్ట్ చేశారు.మరోవైపు నిందితుల్లో కొందరు కేవలం 12వ తరగతి వరకు మాత్రమే చదవగా, మరికొందరు బీఎస్సీ డిగ్రీ పూర్తి చేశారని పోలీస్ అధికారి తెలిపారు. కొందరు గతంలో కాంపౌండర్లుగా, ఆపరేషన్ థియేటర్ సహాయకులుగా పనిచేసినట్లు చెప్పారు. వైద్య రంగంలో తమకున్న ఈ అనుభవాన్ని ఉపయోగించి డాక్టర్లుగా నమ్మించి రోగులకు చికిత్స అందిస్తున్నారని ఆరోపించారు.అలాగే రైడ్స్ సందర్భంగా సుమారు లక్ష విలువైన మందులు, ఇంజెక్షన్లు, సిరప్‌లు, ఇతర వైద్య సామాగ్రిని ఆ క్లినిక్స్ నుంచి స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారి వివరించారు. ఆరోగ్య శాఖ అధికారుల ఫిర్యాదుతో నిందితులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

రష్యా చమురు కొనవద్దని అమెరికా అల్టిమేటం

న్యూ ఢిల్లీ : రష్యా నుంచి చమురు, సహజవాయువు కొనుగోలు చేస్తున్న భారత్ చైనావంటి దేశాలకు డొనాల్డ్ ట్రంప్ సర్కారు హెచ్చరికలు చేసింది. రష్యాపై ఆధారపడటం తగ్గించుకోకపోతే అసాధారణమైన ఆర్థిక ఆంక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొంది. రష్యా చమురును ఇతర దేశాలు కొనుగోలు చేయకుండా కొత్త ఆంక్షలతో కూడిన బిల్లును యూఎస్ కాంగ్రెస్ (ఆమోదించిన నేపథ్యంలో తాజా పరిణామాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.అమెరికన్ కాంగ్రెస్‌లో రిపబ్లికన్ సెనేటర్ రిచర్డ్ బ్లూమెంటల్ మాట్లాడుతూ.. 'భారత్, చైనాలకు మా సందేశం ఒక్కటే. మీ పద్ధతి మార్చుకోండి. మీకు కావాల్సిన చమురు, గ్యాస్‌ను వేరే దేశాల నుంచి కొనండి. బుజ్జగింపులు సరైన వ్యూహం కాదు' అని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ కొత్త ఆంక్షల ద్వారా రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను చర్చలవైపు నెట్టి, ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలుకవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. "పుతిన్, మా దగ్గర నీ నంబర్ ఉంది. ఉక్రెయిన్.. మీరు ఒంటరి కాదు" అని ఆయన అన్నారు.'లిండ్సే ఓ గ్రాహం సాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్ ఆఫ్ 2026' పేరుతో రూపొందించిన ఈ చట్టం, రష్యా అధికారులు, బ్యాంకులు, అలాగే రష్యా ఇంధనాన్ని ప్రపంచవ్యాప్తంగా రవాణా చేస్తున్న 'షాడో ఫ్లీట్' (రహస్య ట్యాంకర్ల వ్యవస్థ) పై కఠిన ఆంక్షలు విధిస్తుంది. ఈ చట్టం ప్రకారం.. రష్యా నుంచి అత్యధికంగా చమురు, గ్యాస్ దిగుమతి చేసుకుంటున్న మొదటి ఐదు దేశాలపై 100 శాతం వరకు టారిఫ్‌లు విధించే అధికారాన్ని అమెరికా అధ్యక్షుడికి కట్టబెడుతుంది. ఈ జాబితాలో భారత్, చైనాలు ప్రధానంగా ఉన్నాయి.

యూపీఐ ఛార్జీలపై వ్యాపారులు, పెట్రోల్ బంక్ నిర్వాహకులు ఆందోళన



న్యూ ఢిల్లీ : యూపీఐ చెల్లింపులపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (యూపీఐ) విధించే నిర్ణయంపై వ్యాపారులు, పెట్రోల్ బంక్ నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రూ.2 వేలకుపైగా విలువైన లావాదేవీలపై ఛార్జీలు విధించడాన్ని వ్యాపార సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. దిల్లీకి చెందిన ప్రముఖ వ్యాపార సంఘం 'ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ' (యూపీఐ) ఈ నిర్ణయంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. ఛార్జీలను ఉపసంహరించుకోకపోతే దేశవ్యాప్తంగా వ్యాపారులు నిరసనలకు దిగుతారని హెచ్చరించింది.పెట్రోల్ బంకులపై అదనపు భారం దేశవ్యాప్తంగా పలువురు పెట్రోల్ బంక్ నిర్వాహకులు తమను సంప్రదించి ఆందోళన వ్యక్తం చేశారని సీటీఐ చైర్మన్ బ్రిజేష్ గోయల్ తెలిపారు. రూ.2 వేలకుపైగా యూపీఐ చెల్లింపులపై యూపీఐ విధిస్తే, ఆన్‌లైన్ చెల్లింపులను స్వీకరించడం నిలిపివేయాల్సి రావచ్చని వారు చెబుతున్నారని పేర్కొన్నారు. సాధారణంగానే కారులో పెట్రోల్ లేదా డీజిల్ నింపినప్పుడు బిల్లు రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు ఉంటుందని గోయల్ వివరించారు. ట్రక్కులకు ఇంధనం నింపితే బిల్లు రూ.10 వేలు దాటుతుందని చెప్పారు. మరోవైపు పెట్రోల్ బంక్ నిర్వాహకులకు లీటరుకు లభించే కమిషన్ చాలా తక్కువగా రూ.3 నుంచి రూ.4 వరకు మాత్రమే ఉంటుందని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో యూపీఐ లావాదేవీలపై యూపీఐ భారం పడితే తమ లాభాలపై ప్రభావం చూపుతుందని పెట్రోల్ బంక్ నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారుఇప్పటికే క్రెడిట్ కార్డులపై ఛార్జీలుక్రెడిట్ కార్డు లావాదేవీలపై ఇప్పటికే 0.8 శాతం నుంచి 1 శాతం వరకు వీణ= విధిస్తున్నారని వ్యాపారులు చెబుతున్నారు. ఇప్పుడు యూపీఐ చెల్లింపులపైనా ఛార్జీలు వస్తే తమపై అదనపు భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అందుకే కొన్ని పెట్రోల్ బంక్‌ల వద్ద "రూ.2 వేల కంటే ఎక్కువ విలువైన యూపీఐ చెల్లింపులు స్వీకరించరు" అని బోర్డులు పెట్టాల్సిన పరిస్థితి రావచ్చని వ్యాపార సంఘాలు చెబుతున్నాయి. అయితే తాజా యూపీఐ విధానంలో ఇంధనం వంటి కొన్ని రంగాల్లో రూ.2 వేలకుపైగా లావాదేవీలకు శాతం ఆధారిత వీణ=కు బదులుగా ప్రతి లావాదేవీకి రూ.5 ఫ్లాట్ వీణ= ఉంటుందని ప్రభుత్వం ప్రకటించింది.

జనరల్ న్యూస్

ఏషియన్ గేమ్స్ నుంచి తెలుగోడు.. వన్డే టీం నుంచి పంత్, పాండ్యా ఔట్..



వెస్టిండీస్ క్రికెట్ జట్టు తో సెప్టెంబర్ 27 ప్రారంభం కానున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం భారత క్రికెట్ జట్టు ఎంపిక పూర్తయింది. ప్రధాన ఆటగాళ్లు కొందరు ఆసియా క్రీడలు ఆడేందుకు జపాన్ వెళ్లనున్న నేపథ్యంలో యువ సారథి శుభ్‌మన్ గిల్) నేతృత్వంలో సరికొత్త కూర్పుతో కూడిన బృందాన్ని ప్రకటించారు. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఆలోచనలపై ఎన్నో అనుమానాలు వ్యక్తమైనప్పటికీ, సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మ వన్డే జట్టులో తన స్థానాన్ని నిలబెట్టుకోవడం విశేషం. ఇంగ్లండ్ గడ్డపై ప్రసిద్ధ లార్డ్స్ మైదానంలో అద్భుతమైన శతకం బాదిన రోహిత్ ఫామ్‌ను పరిగణనలోకి తీసుకుంటూ మేనేజ్‌మెంట్ ఆయనను కొనసాగించింది.ఇక ఎంపిక ప్రక్రియలో ప్రధానంగా కనిపించిన ఐదు కీలక పరిణామాలు విశ్లేషకులను ఆకర్షిస్తున్నాయి. మొదటిది రోహిత్ ఎంపిక కాగా, రెండో అంశం స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా వికెట్ కీపర్ రిషబ్ పంత్ లకు చోటు దక్కకపోవడం. పాండ్యా ఇంకా పూర్తి స్థాయి ఫిట్‌నెస్ సాధించకపోవడంతో పక్కన పెట్టారు. పంత్‌ను పరిగణనలోకి తీసుకోకుండా ధ్రువ్ జురెల్‌కు వికెట్ కీపింగ్ బాధ్యతలు అప్పగించారు.

ఇక ఎంపిక ప్రక్రియలో ప్రధానంగా కనిపించిన ఐదు కీలక పరిణామాలు విశ్లేషకులను ఆకర్షిస్తున్నాయి. మొదటిది రోహిత్ ఎంపిక కాగా, రెండో అంశం స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, వికెట్ కీపర్ రిషబ్ పంత్ లకు చోటు దక్కకపోవడం. పాండ్యా ఇంకా పూర్తి స్థాయి ఫిట్‌నెస్ సాధించకపోవడంతో పక్కన పెట్టారు. పంత్‌ను పరిగణనలోకి తీసుకోకుండా ధ్రువ్ జురెల్కు వికెట్ కీపింగ్ బాధ్యతలు అప్పగించారు.

మూడో అంశం ఏమిటంటే, దేశవాళీ పోటీలలో అదరగొట్టిన ఇద్దరు కొత్త ముఖాలకు భారత జట్టు తలుపులు తెరుచుకున్నాయి. షేర్-ఎ-పంజాబ్ టీ20 లీగ్ లో ప్లేయర్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచిన పంజాబ్ ఆల్‌రౌండర్ నమన్ ధీర్ తొలిసారి వన్డే జట్టులోకి ఎంపికయ్యారు.మూడో అంశం ఏమిటంటే, దేశవాళీ పోటీలలో అదరగొట్టిన ఇద్దరు కొత్త ముఖాలకు భారత జట్టు తలుపులు తెరుచుకున్నాయి. షేర్-ఎ-పంజాబ్ టీ20 లీగ్ × లో ప్లేయర్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచిన పంజాబ్ ఆల్‌రౌండర్ నమన్ ధీర్ తొలిసారి వన్డే జట్టులోకి ఎంపికయ్యారు. ఇక ఎంపిక ప్రక్రియలో ప్రధానంగా కనిపించిన ఐదు కీలక పరిణామాలు విశ్లేషకులను ఆకర్షిస్తున్నాయి. మొదటిది రోహిత్ ఎంపిక కాగా, రెండో అంశం స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, వికెట్ కీపర్ రిషబ్ పంత్ లకు చోటు తనుశ్రీ, స్వాగతిక పాండ, సి.నాగ రూపిణి, పోలమ శ్రీవాస్తవ, పెవల్ తనీష, ముత్యాల అనిక, వానరాసి ప్రసన్న, సి.జయ కాత్యాయని, బుచ్చి హాసిని ఉన్నారు.మిగిలిన జట్లలో టీమ్ ఎఫ్ జట్టుకు ఎన్.బబిత ప్టెన్‌గా ఉండనున్నారు. సి.నాగసాయి అక్షిత, బొక్క దీప్షిక, డి.అనన్య, టి.హర్షిణి, వూర్క రిషిమ, డి.నిష్ట, ధరావత్ రిషిక, ఇ.గౌతమి, పూర్వ లాహోటి, నవురు సంజన, ఎ.జుచిత రెడ్డి జట్టులో చోటు దక్కించుకున్నారు.టీమ్ జిం బృందాన్ని ప్రతీక్ష వెంకటేషనడిపించనుండగా, శరగూడం మిత్ర, పి.బంధన, హీరల్ జోషి, ధరావత్ శ్రావణి, యమున, అక్కీ ఆశ్రిత, ఆస్థా శర్మ, సముద్రాల ఇనాయ, శ్రీ సహస్ర రాజ్, డి.ప్రణవి, ఉదయ చంద్రిక బరిలోకి దిగుతారు.ఇక టీమ్ హెచ్ం జట్టుకు పి.అక్షయ రెడ్డి (సారథిగా వ్యవహరించనున్నారు. ప్రాచీ యాదవ్, వి.నికేషిణి, ఎల్.శ్రుతిక, కె.అనేరా శాంత్, ప్రవంతి, నిత్యశ్రీ, నెల్లుట్ల అక్షయ, కొడిగంటి మనీషా, దివిఎన్ఎం శ్రీ రెన్య, పప్పు కీర్తన, హరిణి ఈ జట్టుకు ఎంపికయ్యారు. ఈ యువ ప్లేయర్లు తమ ప్రతిభతో లీగ్‌లో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు.

మీరు ఇంగువ వాడుతున్నారా? ఎవరెస్ట్, లాల్‌జీ గోధూ బ్రాండ్లకు FSSAI బిగ్ షాక్



మీరు మీ ఆహారంలో ఇంగువను ఉపయోగిస్తుంటే, ఈ వార్త మీకు ఉపయోగపడుతుంది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (FSSAI), రెండు కంపెనీల నుండి మిశ్రమ ఇంగువ అమ్మకాలపై నిషేధం విధించింది. ఆ కంపెనీలు ఎవరెస్ట్ ఫుడ్ ప్రొడక్ట్స్, లాల్జీ గోధూ, కంపెనీ. పరీక్షలలో వారి ఇంగువ నమూనాలలో కొన్ని నిర్ధారిత ఆహార ప్రమాణాలకు అనుగుణంగా లేవని వెల్లడైంది.

ఈ మొత్తం వ్యవహారం ఒక వినియోగదారుడి ఫిర్యాదు తర్వాత ప్రారంభమైంది. మార్కెట్లో అమ్ముతున్న ఒక బ్రాండ్ ఇంగువ నాణ్యతను ఆ ఫిర్యాదు ప్రశ్నించింది. దీని తర్వాత, FSSAI మార్కెట్‌లోని కొన్ని ప్రముఖ ఇంగువ బ్రాండ్‌లపై దర్యాప్తును ప్రారంభించింది. ప్రాథమిక పరీక్షలలో ఎవరెస్ట్, లాల్జీ గోధూ కంపెనీల మిశ్రమ ఇంగువ నమూనాలు నాసిరకంగా ఉన్నట్లు తేలింది. తదనంతరం ముంబైలోని ఈ రెండు కంపెనీల లైసెన్స్ పొందిన యూనిట్ల నుండి తిరిగి నమూనాలను సేకరించారు. ఈ నమూనాలను పరీక్షల కోసం ఒక ప్రయోగశాలకు పంపారు.గుజరాత్‌లోని ఉమర్‌గావ్‌లో ఉన్న మరో ఎవరెస్ట్ యూనిట్ నుండి కూడా నమూనాలను సేకరించారు. ఈ పనిలో గుజరాత్ ఆహార శాఖకు చెందిన ఒక బృందం కూడా పాలుపంచుకుంది. పరీక్షించిన తర్వాత ఈ నమూనాలు కూడా నిర్ధారిత నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేవని తేలింది.

మిశ్రమ ఇంగువలో అసలైన ఇంగువ ఎంత ఉండాలి?

మిశ్రమ ఇంగువను కేవలం శుద్ధమైన ఇంగువతో మాత్రమే తయారు చేయరు. శుద్ధమైన ఇంగువను జిగురు, పిండిపదార్థం, గోధుమ పిండి వంటి పదార్థాలతో కలపడం ద్వారా దీనిని తయారు చేస్తారు. నిబంధనల ప్రకారం, ఇందులో కనీసం 5 శాతం ఆల్కహాల్‌లో కరిగే సారం ఉండాలి. మిశ్రమంలో ఉన్న శుద్ధమైన ఇంగువ పరిమాణాన్ని అంచనా వేయడానికి ఇది ఒక ప్రమాణం. అయితే, పరీక్షించిన ఉత్పత్తులలో 0 నుండి 3 శాతం మధ్య మిశ్రమ ఇంగువ ఉన్నట్లు గుర్తించారు. ఈ ఉత్పత్తులలో కనుగొన్న గాఢతలు సిఫార్సు చేయబడిన ప్రమాణాల కంటే గణనీయంగా తక్కువగా ఉన్నాయి. పర్యవసానంగా మిశ్రమ ఇంగువ ఉత్పత్తి అమ్మకాలపై ఖీూూూ× నిషేధం విధించింది.ఈ దర్యాప్తు కేవలం కల్తీ చేసిన ఇంగువకు మాత్రమే పరిమితం కాలేదు. లాల్జీ గోధూ యూనిట్ నుండి తీసుకున్న ఆరు వేర్వేరు రకాల అసలైన ఇంగువ నమూనాలను కూడా పరీక్షించారు. నిబంధనల ప్రకారం.. అసలైన ఇంగువలోని పిండిపదార్థం (స్టార్చ్) 1 శాతానికి మించకూడదు. అయితే, ఈ ఆరు నమూనాలలో పిండిపదార్థం 15 నుండి 32 శాతం వరకు ఉంది. అంటే పిండిపదార్థం నిర్దేశించిన పరిమితి కంటే గణనీయంగా ఎక్కువగా ఉంది.అసలు FSSAI ఏ చర్యలు:విచారణ అనంతరం, వివాదాస్పదమైన మిశ్రమ ఇంగువ ఉత్పత్తి అమ్మకాలను నిషేధిస్తూ ఖీూూ× ఒక ఉత్తర్వు జారీ చేసింది. ఈ చర్యను ఆహార భద్రత, ప్రమాణాల చట్టం, 2006 కింద తీసుకున్నారు. ఈ విషయంలో అత్యంత ముఖ్యమైన అంశం ఏమిటంటే నిర్ధారిత ప్రమాణాలకు అనుగుణంగా లేని నమూనాలు కలిగిన ఉత్పత్తులపై నియంత్రణ చర్యలు తీసుకోవడం జరిగింది. అందువల్ల ఏదైనా ఆహార ఉత్పత్తికి సంబంధించి ఏ నిర్ణయం తీసుకునే ముందు ప్యాకేజింగ్ సమాచారాన్ని, సంబంధిత అధికారిక అప్‌డేట్‌లను సంప్రదించడం ఉత్తమం.

హెచ్‌సీఏ మహిళల అండర్-19 టీ20 టోర్నీకి రంగం సిద్ధం



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్మహిళల అండర్- విభాగంలో నిర్వహించనున్న టీ20 సూపర్ లీగ్టోర్నీకి సంబంధించి మొత్తం ఎనిమిది జట్లను మంగళవారం అధికారికంగా వెల్లడించింది. క్రికెట్‌లో అత్యంత పొట్టి ఫార్మాట్‌లో వర్ధమాన మహిళా క్రికెటర్ల సత్తా చాటేందుకు ఈ లీగ్ వేదిక కానుంది. యువ క్రీడాకారిణులకు నాణ్యమైన మ్యాచ్ అనుభవం కల్పించడంతో పాటు ప్రతిభావంతులను గుర్తించే లక్ష్యంతో ఈ జట్లను ఎంపిక చేశారు. హైదరాబాద్ నగరంతో పాటు వివిధ జిల్లాలకు చెందిన ప్రతిభావంతులైన అమ్మాయిలకు ఈ జట్లలో చోటు దక్కింది. ఈ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లకు భవిష్యత్తులో ఉన్నత స్థాయి అవకాశాలు దక్కే వీలుంది.జట్ల వివరాల్లోకి వెళితే, టీమ్ ఏం జట్టుకు కమ్మిలి నిధి) కెప్టెన్, వికెట్ కీపర్‌గా వ్యవహరించనున్నారు. ఈ జట్టులో సి.దీక్షిత, జాజ్మిన్ గిల్, బి.కీర్తన, అక్షర గుండు, కె.అర్పిత, దృవిజ్ఞ, అల్లం సృష్టి, సిమ్రాన్ యాదవ్, శ్రీజ, మిద్దెల లికిల (నల్గొండ), ముదావత్ సింధుజ ఎంపికయ్యారు.టీమ్ బిం బృందానికి జి.కావ్య శ్రీ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టగా, నందిగామ అక్షయ, ఆదిమూలం హాసిని, బి.గీతిక ప్రియదర్శిని, వేముల జెనిక్ష, ఆయిషా షేక్, తూము అనన్య, రుక్సార్, ప్రవళిక, తలారి సంసిత, పన్యాల సహస్ర, ప్రణవి సభ్యులుగా ఉన్నారు.టీమ్ సిం జట్టుకు కట్టా తేజస్విని సారథ్యం వహిస్తుండగా, ప్రతీక కంచర్ల, ఎడ్ల దర్శిని, లింగంపల్లి లక్ష్మి సహస్ర, జి.హేమ్మిత శ్రీ, సుప్రీత, బుక్య శారద, నక్కా నిధి కృష్ణ, మేఘన గౌడ్, పట్టిక షాన్వి, సామల చిద్విలాసిని, అంకెనగారి సుచరిత స్థానం సంపాదించారు.టీమ్ డిం జట్టుకు ఎం.శ్రీ గ్రంధ నాయకత్వం వహిస్తున్నారు. ఇందులో ఆర్.లలిత, సజ్జా నాగ శ్రీ చరిత, ఎన్.నీతా శాశ్వత, ప్రతీక, టి.జాహ్నవి, పి.తనుషిక, కె.సహస్ర, ఝాన్సీ, లకవత్ చైతన్య, కన్నం శ్రేయ, సోనాలి ఆడనున్నారు.టీమ్ ఈం జట్టు పగ్గాలను ఎం.చార్వి లక్ష్మి శ్రీ అందుకోగా, వై.ఈశ్వరి, ఎం.అక్షిత గౌడ్, సాయి


ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ డేట్స్ వచ్చేశాయ్.. డిస్కౌంట్లు చూస్తే నోరెళ్లాబెట్టాల్సిందే..




ఆన్‌లైన్ షాపింగ్ ప్రియులు ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ డేట్స్ వచ్చేశాయి. ఈ మెగా సేల్ అక్టోబర్ 9 నుంచి ప్రారంభం కానున్నట్లు ఫ్లిప్‌కార్ట్ అధికారికంగా ప్రకటించింది. ఇందుకు సంబంధించి ఫ్లిప్‌కార్ట్ తమ ప్లాట్‌ఫామ్‌లో ప్రత్యేక మైక్రోసైట్‌ను లైవ్ చేస్తూ, బ్యాంక్ డిస్కౌంట్లు, ప్రత్యేక ఆఫర్ల వివరాలను వెల్లడించింది. సాధారణ యూజర్ల కంటే ఒక రోజు ముందుగానే ప్లస్ మెంబర్స్‌కు ఈ సేల్ అందుబాటులోకి రానుంది. ఫ్లిప్‌కార్ట్ ప్లస్ , ఫ్లిప్‌కార్ట్ బ్లాక్ సభ్యులు, ఫ్లిప్‌కార్ట్ క్రెడిట్ కార్డ్ హోల్డర్లకు ఈ 24 గంటల ఎర్లీ యాక్సెస్ లభిస్తుంది. ప్రధాన సేల్ ప్రారంభం కాకముందే పరిమిత స్టాక్ ఉండే హాట్ డీల్స్‌ను దక్కించుకునే అవకాశం వీరికి దక్కుతుంది.బ్యాంక్ ఆఫర్లు -- క్యాష్‌బ్యాక్ ప్రయోజనాలు మైక్రోసైట్‌లో పొందుపరిచిన సమాచారం ప్రకారం కస్టమర్లకు భారీ ఆర్థిక రాయితీలు లభించనున్నాయి.తక్షణ డిస్కౌంట్: యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ కార్డులను ఉపయోగించి చేసే కొనుగోళ్లపై గరిష్టంగా 10శాతం తక్షణ తగ్గింపు లభిస్తుందిఫ్లిప్‌కార్ట్ యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్: ఈ కార్డు వినియోగదారులు అదనంగా 10 శాతం వరకు పొదుపు చేయవచ్చు.సూపర్ మనీ : మొదటి లావాదేవీపై 10శాతం క్యాష్‌బ్యాక్ అందించనున్నారు.యూపీఐ, ఇతర ప్రముఖ పేమెంట్ గేట్‌వేల ద్వారా చెల్లింపులు జరిపే వారికి సైతం ప్రత్యేక క్యాష్‌బ్యాక్ ప్రయోజనాలు ఉంటాయని సంస్థ తెలిపింది.ఏయే భాగాల్లో భారీ తగ్గింపులు?నిర్దిష్ట ఉత్పత్తుల వారీగా ఇంకా ధరలను అధికారికంగా ప్రకటించనప్పటికీ, ఎలక్ట్రానిక్స్, హోమ్ అప్లయెన్స్‌పై భారీ తగ్గింపులు ఉండనున్నట్లు స్పష్టమైంది. స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, పీసీలు, ట్రూ వైర్‌లెస్ స్టీరియో ఆడియో డివైజ్‌లతో పాటు స్మార్ట్‌వాచ్‌లు, స్మార్ట్ హోమ్ అప్లయన్సెస్, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు వంటి గృహోపకరణాలపై భారీ డిస్కౌంట్స్ ఉండనున్నాయి.ఐఫోన్, శాంసంగ్ డీల్‌కొత్త మొబైల్ కొనాలనుకునే వారికి బిగ్ బిలియన్ డేస్ సేల్ అత్యుత్తమ వేదిక కానుంది.ఆపిల్ ఐఫోన్లు: ఇటీవల ఆపిల్ కొత్త ఐఫోన్ 18 ప్రో సిరీస్‌ను ఆవిష్కరించిన నేపథ్యంలో మునుపటి మోడళ్లయిన ఐఫోన్ 16, ఐఫోన్ 17 సిరీస్‌లపై అదిరిపోయే ప్రైస్ కట్స్ వచ్చే అవకాశం ఉంది.శాంసంగ్ గెలాక్సీ: శాంసంగ్ ప్రీమియం ఫ్లాగ్‌షిప్ గెలాక్సీ ఎస్26 సిరీస్‌పై కూడా ఆకర్షణీయమైన ఎక్స్ఛేంజ్ బోనస్‌లు, ధరల తగ్గింపు ఉండవచ్చని టెక్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే అంతర్జాతీయంగా మెమరీ చిప్‌ల కొరత నెలకొన్నందున కొన్ని ఫోన్ల లభ్యత, తుది ధరలపై ప్రభావం పడే అవకాశం ఉంది.సేల్ ప్రారంభ సమయం దగ్గరపడే కొద్దీ నిర్దిష్ట ప్రోడక్ట్ డీల్స్‌ను ఫ్లిప్‌కార్ట్ ఒక్కొక్కటిగా రివీల్ చేయనుంది. పండుగ సీజన్ షాపింగ్ కోసం వినియోగదారులు ఇప్పటి నుంచే తమ విష్‌లిస్ట్‌లను సిద్ధం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

ఫోర్బ్స్ ఇండియా 2026 జాబితాలో మనోళ్లే తోపులు..







భారత క్రికెటర్లకు మైదానంలోనే కాదు.. బ్రాండ్ ప్రపంచంలోనూ భారీ క్రేజ్ ఉంది. ఆటకు వీడ్కోలు పలికినా కొందరు దిగ్గజాల బ్రాండ్ విలువ ఏమాత్రం తగ్గలేదు. తాజాగా విడుదలైన ఫోర్బ్స్ ఇండియా షోస్టాపర్స్ 2026 జాబితాలో పలువురు భారత క్రికెటర్లు చోటు దక్కించుకున్నారు. వీరిలో విరాట్ కోహ్లీ అందరికంటే ముందున్నాడు. మొత్తం భారత సెలబ్రిటీల్లోనూ అగ్రస్థానాన్ని సొంతం చేసుకున్నాడు.నంబర్ వన్.. విరాట్ కోహ్లీభారత క్రికెటర్లలో అత్యంత విలువైన బ్రాండ్‌గా విరాట్ కోహ్లీ నిలిచాడు. అతడి బ్రాండ్ విలువ ఏకంగా రూ.3,542 కోట్లుగా ఫోర్బ్స్ జాబితా పేర్కొంది.కేవలం క్రికెటర్లలోనే కాదు.. దేశంలోని అన్ని రంగాల సెలబ్రిటీలను కలిపినా కోహ్లీదే అగ్రస్థానం. బాలీవుడ్ స్టార్ షారుక్ ఖాన్, ప్రియాంక చోప్రా వంటి ప్రముఖులను వెనక్కి నెట్టి కోహ్లీ నంబర్ వన్‌గా నిలవడం విశేషం.క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కూడా ఈ జాబితాలో తన ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. మాస్టర్ బ్లాస్టర్ ఉంది. మొత్తం సెలబ్రిటీల జాబితాలో ఆయన 8వ స్థానంలో నిలిచాడు.నాలుగో స్థానంలో బుమ్రా..ప్రస్తుత తరం భారత క్రికెటర్లలో జస్‌ప్రీత్ బుమ్రా ఈ జాబితాలో అత్యంత విలువైన వారిలో ఒకడిగా నిలిచాడు. అతడి బ్రాండ్ విలువ రూ.1,142 కోట్లు.ఫోర్బ్స్ జాబితాలో బుమ్రా మొత్తం 16వ స్థానంలో ఉన్నాడు. మైదానంలో భారత పేస్ దళానికి నాయకుడిగా ఎదిగిన బుమ్రా.. వాణిజ్యంగానూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాడు. బ్రాండ్ విలువ రూ.1,676 కోట్లుగా నమోదైంది.అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్ అయి ఎన్నో సంవత్సరాలు గడిచినా.. సచిన్ బ్రాండ్ ప్రభావం మాత్రం కొనసాగుతూనే

వావ్.. డీమార్ట్ కంటే తక్కువ ధరలు.. ఈ స్టోర్లలో సూపర్ ఆఫర్స్.. నెలకు మస్త్ సేవింగ్స్ ఆదా..



ఇంటికి కావలసిన నిత్యావసర సరుకులు అనగానే మనదేశంలో అందరికీ ముందుగా గుర్తొచ్చేది డిమార్ట్. తక్కువ ధరలకే నాణ్యమైన సరుకులు దొరుకుతాయనే నమ్మకంతో ప్రతి నెలా అక్కడ క్యూ లైన్లలో నిలబడటం అలవాటైపోయింది. అయితే మారుతున్న డిజిటల్ యుగంలో ఆ పరిస్థితి వేగంగా మారుతుంది. మార్కెట్లోకి వచ్చిన పలు కొత్త టెక్నాలజీ యాప్‌లు, మోడరన్ రిటైల్ విభాగాలు ఇప్పుడు డిమార్ట్‌కు గట్టి సవాలు విసురుతున్నాయి. ధరల విషయంలో పోటీ పడటమే కాకుండా కస్టమర్ల సమయాన్ని ఆదా చేసే సరికొత్త వెసులుబాట్లను అందిస్తున్నాయి.

ఆన్‌లైన్ స్టోర్స్‌షాపింగ్ రంగంలో ప్రస్తుతం పెను సంచలనం సృష్టిస్తున్నవి క్విక్ కామర్స్ యాప్‌లు. ఆర్డర్ చేసిన పది నుంచి పదిహేను నిమిషాల వ్యవధిలోనే ఇంటి తలుపు తట్టే బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ వంటి యాప్‌లు, నిత్యావసర ఉత్పత్తులపై ప్రత్యేకమైన క్రాష్ డీల్స్‌ను ఆఫర్ చేస్తున్నాయి. సమయం ఆదా కావడంతో పాటు రవాణా ఖర్చులు కూడా మిగులుతుండటంతో చాలా మంది వీటివైపు మొగ్గు చూపుతున్నారు. మరోవైపు జియో మార్ట్ ఏకంగా ఎంఆర్‌పీపై 40 శాతం వరకు ఆఫర్లు ఇస్తూ, ఉచిత డెలివరీతో డిమార్ట్‌కు గట్టి పోటీనిస్తోంది. నాణ్యమైన ఆర్గానిక్ సరుకుల కోసం బిగ్ బాస్కెట్ తమ ప్రైవేట్ లేబుల్ ఉత్పత్తులపై మంచి డిస్కౌంట్లు ఇస్తుండగా.. అమెజాన్ ఫ్రెష్ , ఫ్లిప్‌కార్ట్ గ్రాసరీ పండుగలు, నెలాఖరు ఆఫర్లు, బ్యాంక్ క్యాష్‌బ్యాక్‌లతో కస్టమర్లను ఆకట్టుకుంటున్నాయి.ఆఫ్‌లైన్ స్టోర్స్‌కేవలం డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లే కాకుండా నేరుగా వెళ్లి కొనుగోలు చేసే ప్రత్యక్ష స్టోర్లలోనూ అనేక ప్రత్యామ్నాయాలు వచ్చాయి. విశాల్ మెగా మార్ట్‌లో కిరాణాతో పాటు దుస్తులు, హోమ్ అప్లయన్స్ డిమార్ట్ కంటే తక్కువ ధరలకే దొరికే సందర్భాలు ఉన్నాయి. అలాగే రిలయన్స్ స్మార్ట్ బజార్ నిర్వహించే ఒకటి కొంటే ఒకటి ఉచితం ఆఫర్లు మధ్యతరగతి జేబుకు పెద్ద ఊరటనిస్తున్నాయి. ఇక పెద్ద ఎత్తున బల్క్ కొనుగోళ్లు చేసే కుటుంబాలకు మెట్రో హోల్‌సేల్ వంటి చోట్ల దక్కే హోల్‌సేల్ రేట్లు డిమార్ట్ ధరల కంటే తక్కువగా ఉంటున్నాయి.స్మార్ట్ షాపింగ్ఒకప్పుడు తక్కువ ధర అనగానే డిమార్ట్ ఒక్కటే మార్గం అనుకునే పరిస్థితి ఇప్పుడు లేదు. వినియోగదారులు షాపింగ్ చేసే ముందు ఆన్‌లైన్ యాప్‌లలో లభించే కార్డ్ ఆఫర్లు, ఉచిత డెలివరీ కూపన్లతో పాటు ఆఫ్‌లైన్ ఆఫర్లను పోల్చి చూసుకుంటే.. సమయంతో పాటు ప్రతినెల వేల రూపాయల బడ్జెట్‌ను సులువుగా ఆదా చేసుకోవచ్చు.

ఆయన తినే రైస్ మనం తినలేము.



చిత్ర పరిశ్రమలో బతికినంత కాలం కింగ్ నాగార్జున లాగా బతకాలి అని ఎంతోమంది హీరోలు కోరుకుంటుంటారు. ఆయన రిచ్‌నెస్ పక్కన పెడితే, ఆయన లైఫ్‌స్టైల్, శారీరక నిర్మాణం, ఆహారపు అలవాట్లు, ఆరోగ్యం ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తాయి. నాగార్జునగారి వ్యక్తిగత మేకప్ మ్యాన్ చంద్ర, ఆయన ఆహార, ఆరోగ్య రహస్యాలను, ఫిట్‌నెస్ ప్రయాణాన్ని ఇటీవల ఒక యూట్యూబ్ ఇంటర్వ్యూలో వివరంగా పంచుకున్నారు. నాగార్జున ఆహారం విషయంలో అత్యంత క్రమశిక్షణతో ఉంటారని చంద్ర వెల్లడించారు. ఆయన వారంలో ఐదు రోజులు మామూలు ఆహారాన్నే తీసుకుంటారు, కానీ "మితంగా తీసుకోవాలి" అనే సూత్రాన్ని పాటిస్తారు. ఎక్కువగా తినరు. ఉదయం అల్పాహారంలో ఒక ఇడ్లీ, లేదా ఒక వడ, లేదా ఒక గారె మాత్రమే తీసుకుంటారని తెలిపారు. మళ్ళీ ఆకలి వేసినప్పుడే తింటారని, ఆకలి లేనిదే తినరని స్పష్టం చేశారు. చాలా మంది లాగా ఆకలి ఉన్నా లేకపోయినా దొరికింది తినేయరని చంద్ర వివరించారు.మధ్యాహ్న భోజనంలో నాగార్జునగారికి కొన్ని ప్రత్యేకమైన వంటకాలు తప్పనిసరిగా ఉండాలి. రోజూ బెండకాయ, హాట్ చిప్స్ ఆయన డైట్‌లో ఉంటాయి. అన్నం విషయంలో దంపుడు బియ్యం (పొట్టు తీయనివి) మాత్రమే తింటారు. ఇవి పాత రోజుల్లో తినే పద్ధతికి దగ్గరగా ఉంటాయని చంద్ర పేర్కొన్నారు. అన్నం చాలా మెత్తగా, దాదాపు చివిడిపోయినట్లు ముద్దగా ఉండాలని ఆయన కోరుకుంటారని, అది అందరూ తినలేరని చంద్ర నవ్వారు. దంపుడు బియ్యంతో పాటు రసం, ఒక అరటిపండు కూడా ఆయన ఆహారంలో భాగం. ఇవన్నీ కూడా తక్కువ మోతాదులోనే తీసుకుంటారని వివరించారు. శనివారం రాత్రి నుండి నాగార్జునగారికి ఇష్టమైన ఆహారం పాంప్లెట్ చేప అని చంద్ర వెల్లడించారు. అవుట్‌డోర్ షూటింగ్స్‌కు

నడవలేని స్థితిలో బెడ్ పై ఢీ ఫేమ్ పండు మాస్టర్





బుల్లితెరపై తన మార్క్ డ్యాన్స్‌తో, కామిడీతో వ ం చి గు ర్తి ం పు తెచ్చుకున్న 'ఢీ' ఫేమ్ పండు (పండు మాస్టర్) ఇటీవల ఒక ఘోర రోడ్డు ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో ఆయన రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి విషమించడంతో వైద్యులు రెండు కాళ్లకు ఆపరేషన్ కూడా చేశారు. ప్రస్తుతం ఆయన కదల్లేని స్థితిలో బెడ్డుపైనే విశ్రాంతి తీసుకుంటున్నారు. మళ్లీ స్టేజ్‌పై మునుపటిలా డ్యాన్స్ స్టెప్పులు వేయడానికి ఆయనకు ఇంకా కొన్ని నెలల సమయం పట్టేలా కనిపిస్తోంది.ఈ క్రమంలో పండుకు ఉపాధి లేదా ఆదాయ మార్గం తాత్కాలికంగా ఆగిపోయింది. సాధారణంగా బుల్లితెర కళాకారులకు ప్రాజెక్ట్‌లు ఉన్నప్పుడే ఆదాయం వస్తుంది. నిలబడే పరిస్థితి లేకపోవడంతో పండుకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఏర్పడింది. అందుకే ఆయన సొంతంగా ఒక యూట్యూబ్ ఛానెల్‌ను ప్రారంభించాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటివరకు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అభిమానులను అలరించిన పండు, ఇకపై తన హెల్త్ అప్‌డేట్స్, వ్యక్తిగత విషయాలు, ఇతర విశేషాలను యూట్యూబ్ ద్వారా పంచుకోనున్నారు.బెడ్డు మీద నుంచే ఒక ప్రత్యేక వీడియోను షూట్ చేస్తూ -- "ఇన్నాళ్లూ నన్ను ఎంతో ఆదరించారు. ఇప్పటివరకు ఇన్‌స్టాలో ఎంటర్‌టైన్ చేశాను. ఇకపై నా అప్‌డేట్స్ అన్నీ యూట్యూబ్‌లోనే ఇస్తాను. నా కొత్త ఛానెల్‌ని సబ్‌స్క్రైబ్ చేసుకుని నాకు సపోర్ట్ చేయండి" అని అభిమానులను, నెటిజన్లను వేడుకున్నారు.'ఢీ' షోలో ఒక సాధారణ డ్యాన్సర్‌గా ప్రయాణం మొదలుపెట్టిన పండు, తన ప్రతిభతో కొరియోగ్రాఫర్‌గా ఎదిగాడు. ముఖ్యంగా 'నక్కిలీసు గొలుసు' పాటతో ఆయన క్రేజ్ రాత్రికి రాత్రే పెరిగిపోయింది. ఆ తర్వాత జబర్దస్త్, శ్రీదేవి డ్రామా కంపెనీ వంటి పలు పాపులర్ షోలు, పండుగ ఈవెంట్లలో పాల్గొంటూ మంచి అభిమానాన్ని సంపాదించుకున్నాడు.పండు ప్రమాదానికి గురైన విషయం తెలిసి 'ఢీ' టీమ్‌తో పాటు యాంకర్ సుమ వంటి ప్రముఖులు కూడా ఆయనకు అండగా నిలిచారు. ఇటీవల ప్రారంభమవుతున్న కొత్త 'ఢీ' సీజన్‌లో పండు లేకపోవడం ఆయన అభిమానులను నిరాశకు గురిచేస్తోంది. ఏది ఏమైనా, పండు త్వరగా కోలుకొని మళ్లీ డ్యాన్స్ ఫ్లోర్‌పైకి రావాలని ఆకాంక్షిస్తూ, ఆయన కొత్త యూట్యూబ్ ఛానెల్‌కి అభిమానులు భారీగా సపోర్ట్ అందిస్తున్నారు.

ఎల్లమ్మలో ఈ యంగ్ హీరోయిన్ ఫిక్స్..?



తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన బలగం సినిమాతో ఒక్కసారిగా ప్రేక్షకుల మనసులు దోచేశాడు కమెడియన్ వేణు. కమెడియన్ గా ప్రస్థానం మొదలు పెట్టి సినిమాలు, టీవీ షోలు చేసి ఆ తర్వాత దర్శకుడిగా మారాడు. కెరీర్ బిగినింగ్ లో చిన్న చిన్న పాత్రల్లో కనిపించిన వేణు, ఆతర్వాత కమెడియన్ గా రాణించాడు. సినిమాలతో పాటు జబర్దస్త్ లాంటి కామెడీ షోలో ఎన్నో స్కిట్స్ చేసి నవ్వులు పూయించాడు. వేణు దర్శకుడిగా మారి చేసిన మొదటి సినిమా బలగం ఎంత పెద్ద విజయం సాదించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ సినిమాకు ఏకంగా నేషనల్ అవార్డు కూడా వచ్చింది. బలగం లాంటి సినిమా చేసిన తర్వాత వేణు గ్యాప్ ఇచ్చి ఇప్పుడు ఎల్లమ్మ సినిమాతో రాబోతున్నాడు.ఈ సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నాడు రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, వీడియో గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. అయితే ఈ సినిమాలో దేవికి జోడీగా నటించే హీరోయిన్ గురించి ఆసక్తికర చర్చ జరుగుతుంది. మొదటి సారి దేవిశ్రీ ప్రసాద్ హీరోగా నటిస్తున్నారు. ఆయన పక్కన ఎవరు సెట్ అవుతారా అన్న క్యూరియాసిటీ అందరిలోనూ మొదలైంది. ఇప్పటికే ఈ సినిమాలో హీరోయిన్ గా సాయి పల్లవి నటిస్తుందని టాక్ వచ్చింది.. ఆ తర్వాత ఆమె కాదు కీర్తిసురేష్ నటిస్తుందని వార్తలు వచ్చాయి. ఆతర్వాత ఆమె కాదు మృణాల్ ఠాకూర్ ని వార్తలు వినిపించాయి. ఇక ఇప్పుడు ఓ యంగ్ హీరోయిన్ పేరు తెరమీదకు వచ్చింది.ఆహీరోయిన్ ఎవరో కాదు అనంతిక. ఈ అమ్మడు మ్యాడ్ సినిమాలో నటించి మెప్పించింది. ఆతర్వాత ఎనిమిది వసంతాలు అనే సినిమాలో నటించింది. ఇక ఇప్పుడు రోమాంచికం అనే సినిమా చేస్తుంది. ఇలా వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఈ చిన్నది. ఇప్పుడు ఎల్లమ్మ సినిమాకు సెలక్ట్ అయ్యిందని టాక్ వినిపిస్తుంది. ఇటీవలే టెస్ట్ కట్ కూడా జరిగిందని. ఆల్మోస్ట్ ఈ అమ్మడు హీరోయిన్ గా ఫిక్స్ అయ్యిందని



నాని 'ది ప్యారడైజ్' సెన్సార్ రివ్యూ వచ్చేసింది..

ఆ సీన్లకు థియేటర్లు దద్దరిల్లాల్సిందేనట

న్యాచురల్ స్టార్ నాని మోస్ట్ అవైటెడ్ సినిమా ది ప్యారడైజ్ సెన్సార్ పూర్తైంది. దీనికి సెన్సార్ సభ్యుల నుంచి పాజిటివ్ బజ్ వచ్చింది. యాక్షన్ సినిమా కదా ఎలా ఉంటుందో, బూతులు గానీ ఎక్కువగా ఉంటాయేమో అని లోపలికి వెళ్లిన వాళ్లకు శ్రీకాంత్ ఓదెల చూపించిన తల్లీ కొడుకుల ఎమోషనల్ సీన్స్, బలమైన ఎపిసోడ్స్, వాటి వెనక ఎమోషన్ చూసి షాక్ అయ్యారని తెలుస్తుంది. ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్సులకు చాలా మంచి బజ్ వినిపిస్తుంది.. ఫస్టాఫ్‌లో వచ్చే జైల్ ఫైట్ సీన్, అలాగే ఇంటర్వెల్ సీన్ బాగా వర్కవుట్ అయ్యాయని తెలుస్తుంది.. సెకండాఫ్‌లో ఎమోషన్స్ మీద ఎక్కువగా ఫోకస్ చేసారు శ్రీకాంత్.. ప్రీ క్లైమాక్స్, క్లైమాక్స్ కూడా బాగా వర్కవుట్ అయ్యాయనే టాక్ గట్టిగానే వినిపిస్తుంది. సినిమాలో యాక్షన్ డోస్ ఎక్కువగానే ఉన్నా.. శ్రీకాంత్ ఓదెల చెప్పిన దానికి కన్విన్స్ అయి చాలా తక్కువ కట్స్ ఇచ్చారనే ప్రచారం జరుగుతుంది. నాని కూడా స్టన్నింగ్ మేకోవర్‌తో షాక్ ఇచ్చారు. అనిరుధ్ మ్యూజిక్ కూడా సినిమాకు మేజర్ హైలైట్ అంటున్నారు. చాలా వరకు యాక్షన్ సీన్స్‌లో వచ్చే బ్యాగ్రౌండ్ స్కోర్ కూడా సినిమా రేంజ్ పెంచిందనే టాక్ వినిపిస్తుంది.. చాలా తక్కువ కట్స్‌తోనే 2 గంటల 49 నిమిషాల నిడివితో సెప్టెంబర్ 24న సినిమా విడుదల కానుంది. మొత్తానికి సెన్సార్ బోర్డ్ నుంచి మంచి రివ్యూనే అందుకుంది.. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ (ఎస్ఎల్వి సినిమాస్) బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ది ప్యారడైజ్ సినిమాను నిర్మించారు. ఈ సినిమాలో నాని సరసన కయాదు లోహర్ హీరోయిన్ గా నటించింది. అలాగా కలెక్షన్ కింగ్ మోహన్ బాబు విలన్ పాత్రలో కనిపించనున్నారు. వీరితో పాటు కిల్ సినిమా ఫేమ్ రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి, సంపూర్ణేష్ బాబు తదితరులు ఈ సినిమాలో వివిధ పాత్రలు పోషించనున్నారు. రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన రెండు పాటలు చార్ట్


హాలీవుడ్‌లో విజయ్ సేతుపతి 'మహారాజ' రీమేక్.. హీరో ఎవరో తెలిస్తే ఆశ్చర్యపోతారు



దక్షిణాది చిత్ర పరిశ్రమలో అత్యంత డిమాండ్ ఉన్న నటులలో ఒకరైన విజయ్ సేతుపతి నటించిన హిట్ చిత్రం 'మహారాజా' ఇప్పుడు హాలీవుడ్‌లో రీమేక్ కాబోతోంది. 2024లో విడుదలై బాక్సాఫీస్ వద్ద పెను సంచలనం సృష్టించిన ఈ క్రైమ్ థ్రిల్లర్ చిత్రం ఇప్పటికే చైనాలోనూ రిలీజై సంచలనం సృష్టించింది. ఇప్పుడు ఈ సెన్సేషనల్ మూవీ ఏకంగా హాలీవుడ్ లో రీమేక్ కానుంది. ఈ విషయాన్ని చిత్ర నిర్మాతలలో ఒకరైన సుధన్ సుందరం అధికారికంగా ధృవీకరించారు. కాగా భారతదేశంలోనే కాకుండా చైనాలో కూడా 'మహారాజ్' సినిమా భారీ విజయం సాధించింది. ఇక్కడ థియేటర్లలో 91 కోట్లకు పైగా వసూలు చేయడమే కాకుండా, ఓటీటీలో కూడా ప్రశంసలు అందుకుంది. ఈ అపూర్వమైన విజయాన్ని చూసి, ఒక ప్రముఖ హాలీవుడ్ ఏజెన్సీ రీమేక్ హక్కులను కొనుగోలు చేసింది. ఈ భారీ ప్రాజెక్ట్ వచ్చే ఏడాది ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ చిత్రంలో హాలీవుడ్‌కు చెందిన ఒక అగ్రశ్రేణి నటుడు ప్రధాన పాత్ర పోషించనున్నారు. ప్రముఖ నటుడు మాథ్యూ మెక్కోనాహే ప్రధాన పాత్రలో కనిపించనున్నారని వదంతులు బలంగా వినిపిస్తున్నాయి. అయితే, దీనిపై నిర్మాత సుధన్ స్పందిస్తూ.. 'వారు చాలా మంది నటులతో చర్చలు జరుపుతున్నారు. ఆ జాబితాలో మాథ్యూ కూడా ఉండవచ్చు. నటీనటులు స్టూడియో వివరాలను ఏజెన్సీ అధికారికంగా ప్రకటిస్తుంది' అని పేర్కొన్నారు.నితిలన్ స్వామినాథన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ప్రతినాయకుడిగా నటించారు. అలాగే సచనా నమీదాస్, కళ్యాణి శినికా, మమతా మోహన్‌దాస్,

ఆ హీరో అంటే పిచ్చి.. అతనితో మూవీ డేట్‌కు వెళ్తా

టాలీవుడ్‌లో ప్రస్తుతం వాంటెడ్ హీరోయిన్లలో ఒకరిగా దూసుకుపోతోంది పంజాబీ ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి. 'హిట్ 2', 'గుంటూరు కారం', 'లక్కీ భాస్కర్', అనగనగా ఒక రాజు వంటి చిత్రాలతో వరుస విజయాలను అందుకుంటూ ఇండస్ట్రీలో 'లక్కీ ఛామ్'గా మారిపోయింది. కేవలం టాలీవుడ్‌లోనే కాకుండా కోలీవుడ్‌లోనూ విజయ్ దళపతి సరసన నటించి అక్కడి ప్రేక్షకుల మనసులను గెలుచుకుంది. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ ఆచి తూచి సినిమాలు చేస్తూ మెప్పిస్తుంది. కాగా గతంలో ఈ ముద్దుగుమ్మ ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఓ ఇంటర్వ్యూలో.. "ఒకవేళ మీరు సినీ పరిశ్రమకు చెందిన ఏ హీరోతోనైనా 'మూవీ డేట్' (సినిమాకు వెళ్లడం) కి వెళ్లాల్సి వస్తే.. ఎవరిని ఎంచుకుంటారు?" అని యాంకర్ అడగ్గా ఆసక్తికర సమాధానం చెప్పింది.ఆ ప్రశ్నకు మీనాక్షి ఏమాత్రం తడుముకోకుండా, ఎంతో ఉత్సాహంగా కోలీవుడ్ స్టార్ హీరో శింబు పేరును చెప్పింది. "నేను మూవీ డేట్‌కు వెళ్లాలనుకుంటే ఖచ్చితంగా శింబు సార్‌తోనే వెళ్తాను" అంటూ చాలా ఎగ్జైటింగ్‌గా సమాధానం ఇచ్చింది. శింబు స్క్రీన్ ప్రెజెన్స్, ఆయన నటన అంటే తనకు చాలా ఇష్టమని ఈ బ్యూటీ పేర్కొంది. శింబుపై మీనాక్షి చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.



Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.